ఈ ఎన్నికలతో పూర్తిగా లాభం పొందండి
PARAGON NYLON SARES
ప్యారగాన్ నైలాన్ చీరలు
ఒకసారి చూచి తృప్తితెందండి...ప్రతిచీర
ఆకర్షణని, అందాన్ని కల్గిన్నది
స్టాకిస్టులు: బుల్‌చంద్ అండ్ కో
"సిల్కు ప్యాలెస్" ఆబిడ్‌రోడ్, ఫోన్ నెం. 4288
(Khan & Sons)

Reg. No. H-634 200699 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

వీనస్ డ్రెస్సెస్
అందమైన బిస్కి రెడిమేడ్‌దుస్తులను తయారు చేయువారు.
H. O. విజయవాడ
బ్రాంచీ
8407 రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్

సంపుటి 3 హైదరాబాద్: ఆదివారం 9-3-1958 సంచిక 238

రాష్ట్రంలో తేయాకు, కాఫీ, రబ్బరుతోటల అభివృద్ధికి కృషి

వ్యవసాయ, అటవీశాఖల పద్దులను అసెంబ్లీలో ప్రవేశపెడుతూ తిమ్మారెడ్డి ప్రకటన

--(*)--

బడ్జెటులో కేటాయించిన మొత్తం చాలదని సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 8

రాష్ట్రంలో తేయాకు, కాఫీ, మిరియాలు, అనాస, రబ్బరు తోటలను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం నిశ్చయించిందని నేడు అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వెల్లడించారు.

గత సంవత్సరం అనాసతోటలను పెంచటంలో ప్రభుత్వం జరిపిన పరిశోధన విజయవంతమైనదని ఆయన అన్నారు.

1958-59 సంవత్సరానికి వ్యవసాయం, అడవులు, మత్స్య పరిశ్రమ, పశువులు, వ్యవసాయ పరిశ్రమ, సహకారం, వ్యవసాయ మార్కెటింగు, గ్రామీణాభివృద్ధి, పరిశోధన మొదలైన పద్దులకింద గ్రాంట్లను కోరుతూ శ్రీ తిమ్మారెడ్డి అసెంబ్లీలో డిమాండ్‌నుపెట్టారు.

ఇంతవరకు వ్యవసాయరంగంలో ఉపయోగించబడుతున్న ఎరగంధపు చెక్క విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నదనీ, ఇదివరకు టన్ను పదిరూపాయలకు అమ్మబడిన ఈచెక్క గత సంవత్సరం టన్ను 650 రూపాయలకు అమ్మబడిందనీ ఆయన వెల్లడించారు. ఇకముందు దీనివిలువ టన్ను 2000 రూపాయలవరకు పెరగగల అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. మన ప్రాంతాలలో విస్తారంగా పెంచబడుతున్న రోస్‌వుడ్ కూడా విదేశాలలో ముఖ్యంగా అమెరికా దేశంలో ఎక్కువగా వాడబడుతున్నదని ఆయన అన్నారు. వెదురుకట్ట సంవత్సరాల కంటె, గత సంవత్సరంలో అడవుల వల్ల ఎక్కువ ఆదాయం లభించిందని అన్నారు.

విదేశ మారకం సంపాదించిన జీడిమామిడి తోటలను కూడా వృద్ధి చేయటానికి ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు

650 మైళ్ళ ఆంధ్రతీర ప్రాంతం పొడుగునా చేపల పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కలవనీ బొంబాయిలో ఉన్నటువంటి లోతు సముద్రం నుండి చేపలనుపట్టేయానిట్లను దాదాపు ఆరింటిని ఆంధ్రతీరంలో ఏర్పాటు చేయవచ్చునని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి కొంత ధనసహాయాన్ని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. చేపల పరిశ్రమను వృద్ధి చేయడం ద్వారా ఆహార పరిస్థితిపై ఒత్తిడిని కొంతవరకు తొలగించవచ్చు. చేపల పరిశ్రమ అభివృద్ధికి వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం 25 లక్షల రూపాయలను కేటాయించింది.

(మిగతా 4వ పేజీలో)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రాయలసీమనుండి మైసూరు మున్నగు ప్రదేశాలకు వలస

ప్రభుత్వానికి సమాచార మేమీ తెలియలేదట

హైదరాబాద్, మార్చి 8

రాయలసీమలో అనావృష్టికి గురియైన ప్రాంతాలనుంచి పనులకోసం వలస మైసూరు మున్నగు దేశాలకు ప్రజలు వలస వెళ్ళుతున్నట్లు ప్రభుత్వానికి సమాచారం తెలియలేదని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈ రోజున రాష్ట్ర అసెంబ్లీలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు.

వలసలుగాను అనావృష్టికి గురియైన ప్రాంతాలనుంచి ప్రజలు మైసూరు మున్నగు ప్రదేశాలకు అధిక సంఖ్యాకులుగా వలస వెళ్ళుతూ ఉండడం వల్ల ఆ ప్రాంతప్రజల సహాయార్థం ప్రభుత్వం వారు పనులు కల్పిస్తారా? అని శ్రీ సి. సుబ్బారాయుడుగారు (కాంగ్రెస్) ప్రశ్నించారు. అనంతపూరు మున్నగు ప్రదేశాలనుంచి మైసూరుకు వెళ్ళు రైళ్ళు వలస వెళ్ళేవారితో కిటకిటలాడుతున్నవని శ్రీ సుబ్బారాయుడు గారు అన్నారు. శ్రీ వెంకట్రావుగారు సమాధానమిస్తూ పనులు లేని వ్యవసాయ కూలీల సహాయార్థం మైనర్ ఇరిగేషన్ పనులను వారంభించాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేసిందని తెలిపారు. ఇట్టిపనులు ఎక్కడెక్కడ అవసరమని భావించబడుతున్నదో ప్రభుత్వానికి తెలపాలనీ గూడా కలెక్టర్లు కోరబడినారని మంత్రి తెలిపారు.

అనంతపూరు జిల్లాలో మామ్రప్రాంతమేదీ లేదనీ, అనావృష్టివల్ల ప్రభుత్వ నష్టమైనందున జిల్లాలోని 5 తాలూకాలలో 381 గ్రామాలలో ధాన్యాలకొరత యేర్పడి ఉన్నదని అంతకు పూర్వం రెవెన్యూ మంత్రి శ్రీ నారాయణప్పగారి ప్రశ్నకు సమాధానంగా తెలిపి ఉండెను.

భూమిశిస్తు వసూలు, భూమిశిస్తు బకాయిల వసూలు ప్రభుత్వం కాత్కాలికంగా నిలుపు చేసిందనీ, కొన్ని ప్రాంతాలలో తత్క్షణ సహాయ చర్యగా అప్పువాయిదాల చెల్లింపులను నిలుపుచేయడమైనదని మంత్రి తెలిపారు. అనావృష్టికి గురియైన ఇతర ప్రాంతాలలోగూడా ఇట్టి సౌకర్యాలు కల్పించే విషయమూ ఇట్టి ప్రాంతాలన్నిటికి ఇప్పుడు సౌకర్యాలు వర్తింపజేసే విషయమూ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన తెలిపారు.

పంచాయతులకు ద్రవ్య సహాయం చేసే సంస్థ

రాష్ట్రంలోని పంచాయతులకు ద్రవ్యసహాయంచేసేసంస్థ (ఫైనాన్సింగ్ కార్పొరేషన్) వివరాలను స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరలు ఇప్పుడు తయారు చేస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు సభవారికి తెలిపారు.

ముఖ్యమంత్రి స్థానిక స్వపరిపాలన

(మిగతా 4వ పేజీలో)

కొత్తగూడెం గనిలో సంభవించిన అగ్ని ప్రమాదం

అధికారి వివరణ

హైదరాబాద్, మార్చి 8

కొత్తగూడెంలోని నాలుగవనెంబర్ బొగ్గుగనిలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదం సాధారణంగా అనుకునే బొగ్గుగని ప్రమాదంలాటిది కాదని నిజాం గనుల ఆపరేటివ్ డైరెక్టర్ నేడిక్కడ అన్నారు.

ఈ రోజున ఒక పత్రికాప్రకటనచేస్తూ ఆయన ఆ గనులలో గ్యాస్ లేకుండేదని తెలిపారు. పైభాగం కూలిపోకుండా ఆసరాలోసం పెట్టబడిన కర్రెగుంజలలో ఒక దానికి నిప్పంటుకోనడంవల్ల ఈ ప్రమాదం సంభవించినదని, రాయితో మూడుకొన్న మార్గం మట్టుకే ఈ నిప్పు పరిమితమై ఉండిపోయిందనీ బొగ్గు ఉన్న ప్రాంతం వరకు వ్యాపించలేదని ఆయన అన్నారు.

ఈ గని త్వరలోనే మూసివేయఉన్న ఏడెన్ న్యాయంగా తమకురావాలిడనున్నది గనుక అందులోని సామగ్రిలని యెమెన్ వారం. ఇక ఇప్పుడు ఆ చాలావరకు వెలుపలికి తీసుకొనిరాబడి ప్రాంతాన్ని విముక్తం చేయగలమని నది. సుమారు 40 వేలు విలువచేసే ఆశిస్తున్నాంఅని అన్నారు యువరాజు సామగ్రి ఇంకా ఉన్నది. అదికూడా అల్ బదర్ నేడిక్కడ మాట్లాడుతూ, తెచ్చేందుకుప్రయత్నాలుజరుగుతున్నవి. నూతన అరబ్ రిపబ్లిక్ యొక్క ఈ గనులలో గ్యాస్ లేనప్పటికి అప్పుడప్పుడు ఉపాధ్యక్షులు, 16 మంది మంత్రులు పరిశీలించారు. మాత్రం తప్పక్రత్రులు ఈ రోజున అధ్యక్షుడు కర్నల్ కుండా జరుగు చున్నదని ఆయన నాసర్ ఎదుట ప్రమాణ స్వీకారం తెలిపారు. తెలిపారు.

అరబ్ రిపబ్లిక్‌లో యెమెన్ చేరిక

ఒప్పందంపై సంతకాలు

డెమాస్కస్, మార్చి 8

ఎర్రసముద్రతీరరాజ్యమైన యెమెన్‌ను ఐక్యఅరబ్ రిపబ్లిక్‌తో కలిపి సమాఖ్యను ఏర్పాటు చేస్తున్న ఒడంబడికపై అధ్యక్షుడు కర్నల్ నాసర్, యెమెన్ యువరాజు మహమ్మద్ అల్ బదర్ ఈ రోజున సంతకాలు చేశారు.

ఈ ఉత్తర్వు ప్రకారం ఒక ఫెడరల్ కౌన్సిల్ ఏర్పాటు చేయబడి రక్షణ, ఆర్థిక, సాంస్కృతిక వ్యవహారాలు దానికి అప్పగించబడతాయి.

ఈ సమాఖ్యకు ఒకే సేన ఉంటుంది. కాని అంతర్జాతీయరంగంలో యెమెన్ స్థానంలోగాని, యెమెన్ రాజు పరిపాలనాధికారంలోగాని మార్పురాదు.

యెమెన్ చేరికతో ఇప్పుడు అరబ్ రిపబ్లిక్ వైశాల్యం 6 88,000 చదరపు మైళ్ళు, జనాభా 8,18,00,000 అయింది. ప్రస్తుతం బ్రిటన్ ధర్మకర్తృత్వంలో

తెలంగాణా మహాసభ ప్రారంభోత్సవం

"పెద్ద మనుషుల ఒడంబడిక"ను అమలుపరచాలని పలువురి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 8

ఆంధ్ర, తెలంగాణా సాయికలమధ్య జరిగిన "పెద్ద మనుషుల ఒడంబడిక" ను ఆచరణలో పెట్టడంలేదని తెలంగాణా మహాసభ కన్వెన్షన్‌ను ప్రారంభిస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ హరిశ్చంద్ర పేడా ఈ రోజున సాయంకాలం ఇక్కడ ఒక ఆరోపణ చేశారు.

ఆంధ్రతో కలసి సమైక్య ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి ఒప్పుకుంటే తెలంగాణాకు ఏయే రక్షణలు కల్పించాలనే విషయం ఆ ఒడంబడికలో పొందుపరచబడియున్నదని శ్రీ పేడా అన్నారు.

"ఈ పెద్ద మనుషుల ఒడంబడిక" సంగతి నాయకులు పూర్తిగా మరచిపోయినట్లున్నారని తెలంగాణా ప్రజలు ఈ రోజున అనుకుంటున్నారని, ఇది ముఖ్యంగా గమనించాలని శ్రీ పేడా అన్నారు. మార్పులు చేయడానికి తెలంగాణా ప్రజలు అంగీకరించనంతవరకు ఆ ఒడంబడికను "బుట్టబాఖలు" చేయటం జరగజాలదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని కూడా పాటించటం జరుగలేదని శ్రీ పేడా మరో ఆరోపణ చేశారు. ఈ చట్టం ప్రకారం తెలంగాణాకు ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేయాలి. బడ్జెటు తదితర విషయాలు ఈ సంఘంలో చర్చించబడాలి. సంవత్సరానికి మించిన కాలం గడచిపోయిందని, ఒక బడ్జెటు సంవత్సరం కూడా పూర్తిగా గడచిపోయిందని, అయినా ప్రాంతీయ సంఘం ఇంకా వెలుగులోకి రాలేదని ఆయన అన్నారు. ఈ ప్రాంతీయ సంఘం అమలులోకి వస్తే ఈనాడున్న కష్టాలలోనూ ఉండకపోయేవని అన్నారు.

ఉద్యోగాల, చట్టాలవిషయంలోనూ సమీక్షించాలి. ప్రస్తావించబడిన ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వడానికి ఒక చర్చాసంఘం ఉన్నట్టయితే ఉన్నవైపు ఖర్చులకు అర్థమేమయినా సమస్యలన్నీ సామరస్య పూర్వకంగా పరిష్కరించుకో వచ్చునన్నారు. ఇలాగే ఆదరాలను ప్రాంతీయసంఘం పేరు "సత్తకుండి"కి అర్థితం తేయబడ్డినని

ప్రత్యేకరాష్ట్ర ప్రసక్తిలేదు

ఈ సందర్భంలో శ్రీ పేడా ప్రజలకు హెచ్చరికచేస్తూ ఆంధ్రప్రదేశ్ అనేక మార్పులకు ప్రత్యక్షంగా ఉన్న సత్యమని, ఏకీకరణకుముందు రోజులలోవలె ఇప్పుడు ఇక ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కోరడమనే ప్రశ్నేలేదని, ఉమాటకూడా ఎత్తవద్దని అన్నారు.

తెలంగాణా ప్రజలకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వంపట్ల సంపూర్ణ సద్భావమే ఉన్నదనీ కాని మరోరకమైన అభిప్రాయంలేదని శ్రీ పేడా ప్రకటించారు. ఉభయ ప్రాంతాల ప్రజలు స్నేహభావంతో కలిసి కట్టుగా పురోగమించటానికి కృత నిశ్చయంచేసుకొన్నారని ఆయన అన్నారు. తెలంగాణావారు ఎప్పుడైనా తమను నిర్లక్ష్యం చేశారని ఫిర్యాదు చేస్తే, ఫలానా పక్షాన్ని తీర్చాలని కోరితే వారికి ప్రాంతీయ దురభిమానాన్ని అంటగట్ట రాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కన్వెన్షన్‌కు అధ్యక్షత వహించిన ఎన్. వెంకటస్వామిగారు మాట్లాడుతూ, విస్తృతాంధ్ర రాష్ట్రం నుంచి విడిపోదామని తెలంగాణా ప్రజలు ఎట్టి పరిస్థితులలోను అనుకోరాదని హెచ్చరిక చేశారు. శ్రీ వెంకటస్వామి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గత 18 నెలలలో అవలంబించిన వైఖరిని సమీక్షించారు.

ఏకీకరణ తర్వాత [illegible] అనుసరించిన వైఖరులకు అర్థమేమయినా ఉన్నదని ఆయన అన్నారు. "పెద్దమనుషుల ఒడంబడిక" [illegible] "సత్తకుండి"కి అర్థితం తేయబడ్డినని

వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల

116 మంది శాసనసభ్యుల సంతకాలతో విజ్ఞాపనపత్రం సమర్పణ

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 8

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం స్థాపించదలచుకొన్న ఇంజనీరింగ్ కళాశాల వరంగల్‌లోనే నెలకొల్పబడగలదనీ, ఇందుకు అవసరమైన చర్యలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటుందనీ వరంగల్ నుండి వచ్చిన విద్యార్థి ప్రతినిధివర్గానికి నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హామీఇచ్చారు.

ఇంజనీరింగ్ కళాశాల సంస్థాపన సంఘ కార్యదర్శి శ్రీ బి. శ్రీనివాసరావు ఈ విషయాన్ని వెల్లడిస్తూ, 116 మంది అసెంబ్లీ సభ్యులచే సంతకాలు చేయబడిన విజ్ఞానపత్రమొకటి ముఖ్యమంత్రికి అందజేయ బడిందనిఅన్నారు విజ్ఞాపన పత్రంపై 82 మంది తెలంగాణ ప్రాంతసభ్యులు, 34 మంది ఆంధ్ర సభ్యులు సంతకాలుచేశారు.

జాతీయ విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. గోపాలకృష్ణ, శ్రీ పి. సుధాకర్ రెడ్డిగారలు ప్రతినిధివర్గంలోని ఇతరసభ్యులు.

వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల అవశ్యకతనుగురించి విజ్ఞాపనపత్రంలో వివరించబడింది. శ్రీ పి. వెంకట్రామరెడ్డి కళాశాలకు 16 లక్షల రూపాయలు ఖరీదుచేసే విశాలమైన భవనాన్ని దానంచేశారు వరంగల్‌లో ఒక ఇంజనీరింగ్ కళాశాల స్థాపించవలసిందిగా పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వ కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులుచేయబడినవని పత్రంలో పేర్కొనబడింది. రెండవ ప్రణాళిక మొదటి అర్ధభాగంలో కళాశాల స్థాపించాలనికూడా విజ్ఞాపనపత్రంలో పేర్కొనబడినది.

ఎం. పి. ల నివాసాలలో దొంగతనాలు

న్యూఢిల్లీ, మార్చి 8

న్యూఢిల్లీలోని ఉత్తర, దక్షిణ ఎవెన్యూలలో ఉన్న పార్లమెంటు సభ్యుల నివాస గృహాలలో 1957 వ సంవత్సరంలో మొత్తం 20 దొంగతనాలు జరిగాయని లోక్‌సభలో హోంశాఖ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ఈరోజున తెలిపారు.

ఇందులోనుంచి 5 కేసులలో దొంగలు, సొమ్ము పట్టుబడ్డాయని శ్రీ పున్నూస్‌కు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు. మళ్ళీ దొంగతనాలు జరుగకుండా పోలీసుదళాలు ఉత్తర, దక్షిణ ఎవెన్యూలలో రాత్రింబగళ్ళు గస్తీ తిరుగుతున్నాయని ఆయన అన్నారు. కాబర్న్ రోడ్‌లోని పోలీసు పోస్టును పోలీసు స్టేషన్‌గా మారుస్తున్నట్టు కూడా మంత్రి తెలిపారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూత్ర అధ్యక్షుడుగా రాష్ట్ర మాజీ ఉప మంత్రి శ్రీ చతుర్భుజశర్మ ఎన్నుకోబడ్డారు.

ఎవరెస్టును మరొక సారిజయించడానికి టెన్సింగ్ యత్నం

కలకత్తా, మార్చి 8

ఎవరెస్టు విశేష టెన్సింగ్ నార్కే వచ్చే సంవత్సరం మళ్ళ మరొకసారి ఎవరెస్టు శిఖరంపైకి యాత్ర సాగించటం సంభవం. ఈ సంగతిని ఆయనే నేడిక్కడ వెల్లడించారు.

ఇటలీ పర్యటనానంతరం శ్రీ టెన్సింగ్ డార్జిలింగ్ తిరిగి వెళ్తూ నేడిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటించారు. ఎవరెస్టు పైకి వెళ్ళాలనే కోరికతో వచ్చే వర్షకాలానికి ముందు భారతదేశానికి రానున్న అమెరికన్ బృందంతో కలిసి ఆయన వెళ్ళవచ్చునట.

దారిలో బొంబాయిలో ఆగిన సమయంలో శ్రీ టెన్సింగ్ దవళగిరిలో ఉన్న స్విస్ పర్వతారోహక దళాన్ని కలుసుకున్నారు. నేపాల్‌లో ఇంతవరకు ఎత్తయినా కనుగొనబడని శిఖర మొకటి ఉంది. దానిపైకి వెళ్ళే ప్రయత్నానికి సంబంధించి తన వద్దనున్న ప్రతిపాదనలపై శ్రీ టెన్సింగ్ స్విస్ బృందంతో చర్చలు జరిపారు.

మంచు మనిషి

ఇతర ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ టెన్సింగ్ తాను మంచు మనిషిని ఎప్పుడూ చూడలేదని అన్నారు. కాని ఆయన తండ్రి మిగ్మా మాత్రం రెండు సార్లు చూడాడట. 1958 లో ఒక సారి, అంతకు ముందు మరొకసారి చూచాడట. రమ్యాలో మంచు మనిషిని గురించి వినబడుతున్న వార్తలను ప్రస్తావించి, శ్రీ టెన్సింగ్ మంచు మనిషిని తాను ఎత్తుకొని రమ్యా వెళ్ళిపోయినట్టుఉన్నాడని చమత్కారం చేశారు.

ఔరంగాబాద్ సమీపంలో గుడ్సు బండికి ప్రమాదం

17 వ్యాగన్లు పట్టాలు తప్పిపోయిన వైనం

హైదరాబాదు, మార్చి 8

మన్‌మాడ్ – జాల్నా సెక్షన్‌లో ఔరంగాబాదుకు సమీపంగా నేటి తెల్లవారిఝామున 4 గంటలకు లతూర్ ఎల్లోరా రోడ్డు స్టేషన్‌ల మధ్య ఒక గుడ్సు బండి (నెం 608) బోల్తాపడి 17 వ్యాగన్లు పట్టాలు తప్పి క్రింద పడిపోయినవి.

ఎవరికీ గాయాలు తగలలేదు. ఒక రైల్వేవంతెన మట్టుకు బాగా దెబ్బతిన్నది.

సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటన ప్రకారం ఆ ప్రాంతంలో తిరిగి యథా విధి రాకపోకలు సాగించటానికి 48 గంటలు పట్టవచ్చునని తెలుస్తున్నది.

ఈ లోగా గుడ్సుబండి పడిపోయిన కారణంగా లైన్ పైన నిలిచి పోయిన ప్యాసింజర్ రైళ్ళలోని ప్రయాణీకులను వారి వారి గమ్యస్థానాలకు తీర్చుటానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

పట్టాలపైన శిథిలాలను తొలగించి దారిని పరిశుభ్రం చేయటానికి సికిందరాబాద్, మన్‌మాడ్, జాల్నాల నుంచి కార్మికులతో సహా మూడు బ్రేక్ డౌన్ రైళ్ళు ప్రమాద స్థలానికి హుటాహుటి తీసుకొన్నాయి. సంఘటనకు కారణాలపై దర్యాప్తు జరుగుతున్నది. -పి.టి.ఐ., యు.పి.ఐ

పోలీసులపై యాత్రికుల అత్యాచారం

ఉత్సవంలో సంఘటన

హైదరాబాద్, మార్చి 7

గుంటూరుజిల్లా తాలూకా, ఒంగోలు తాలూకా సింగరాయికొండలో మార్చి 5వ తేదీ మధ్యాహ్నం ఒక పెద్ద యాత్రికుల సమూహం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పద్మనారాయణ గారిని, హెడ్ కానిస్టేబుల్ ఇస్మాయెల్, కానిస్టేబుల్ హనుమంతరావ్ గారలను తీవ్రంగా కొట్టారు. ముగ్గురు పోలీసులూ స్పృహ కోల్పోయారు.

సింగరాయి కొండ ఉత్సవానికి చాలామంది యాత్రికులు వచ్చారు. ఒక బస్సు పొరగను కానిస్టేబుల్ శ్రీ హనుమంతరావు కొట్టాడని అంటున్నారు. యాత్రికులు ఉద్రిక్తులై వెంటనే పోలీసు స్టేషన్‌లో కొరబడ్డ అక్కడున్న పోలీసు వారిని కొట్టారు. తువాకి పారిపోతేశారు. ముగ్గురు పోలీసులను అక్కడి అనుభవిలో చేర్చారు. వారు ఆరోగ్యం కోలుకొంటున్నారు. ఉన్నత పోలీసు అధికారులు అక్కడికి వెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు.

కరాచీ అగ్ని ప్రమాదం

మరి 21 శవాలు బయట పడినట్టు వార్త

కరాచీ, మార్చి 8

కరాచీలో బుధవారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో శాలికూటపు ఇళ్ళలోనుంచి ఈరోజున మరి 21 శవాలు బయటపడినవి. దీనితో ఈ అగ్నిప్రమాదం మృతులసంఖ్య ఇప్పుడు 44 అయింది.

కూలిపోయినఇళ్ళలో ఇంకా వెతకటం జరుగుతున్నది. ఈలోగా నగరంలో నెలరోజులవరకు బాణా సంచా అమ్మకూడదని కరాచీ పోలీస్ కమిషనర్ ఒక నిషేధాజ్ఞ జారీచేశారు

ఆయనఅన్నారు.

తెలంగాణాకు 1962 వరకు ప్రత్యేక పి.సి.సి. ఉంచుతామనేవాగ్దానం చెల్లించలేదన్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి పదవిని రద్దుచేయడం పెద్దమనుషుల ఒడంబడికకు మరొక విఘాతమని శ్రీ వెంకటస్వామిఅన్నారు. "అలాగే" పరిపాలన వ్యవహారాలకు సంబంధించి ఇవ్వబడిన హామీలు కూడా వ్యతిరేకించబడుతున్నట్టు నింటున్నాం అని ఆయన అన్నారు. బంధు పక్షపాతం పెరిగిపోయిందని ఆయన ఆరోపించారు.

"మద్రాస్ పద్ధతులు"

ఆంధ్రప్రదేశ్ పరిపాలనా వ్యవస్థ అనుసరిస్తున్న "మద్రాస్ పద్ధతుల"వల్ల అనుకున్న విధంగా అసలు పని సాగటం లేదని, జాప్యంమితిమీరి పోయిందని, మద్రాస్ నుంచి మారేళ్ళ క్రింది పరిపాలన పద్ధతులను అనుకరించటం మూలంగా పని కుంటుపడి పోయిందని అన్నారు.

మొత్తంమీద ప్రజలందరిలో ఒక

(మిగతా 4వ పేజీలో)

పొదుపు పథకాల ఉద్యమంలో ఆదిలాబాద్‌కు అగ్ర తాంబూలం

కరీంనగరం జిల్లాలో కూడా లక్ష్యాన్ని మించి వసూళ్ళు

హైదరాబాదు, మార్చి 8

చిన్న పొదుపు పథకాల ఉద్యమంలో 1958 జనవరి నెలాంతానాటికి ఆదిలాబాదు జిల్లాలో అయిన వసూళ్ళు నిర్ణీత లక్ష్యం కంటె ఒకటన్నర లక్షలు మించినవి.

ఈ వసూళ్ళలో రెండవ స్థానం కరీంనగర్ జిల్లాకు లభించింది. మార్చి ప్రకటన వేదీనాటికి ఈ జిల్లాలో అనుకొన్నదానికంటె 20 వేలు ఎక్కువ వసూళ్ళయ్యాయి.

సూరత్‌లో వడగాళ్ళు

సూరత్, మార్చి 8

గత రెండు రోజులనుంచి సూరత్ పట్టణంలో వడగాళ్ళు పిడుస్తున్నవి. ఇవాటి అత్యధిక ఉష్ణగత 101 డిగ్రీల వద్దకు వెళ్ళగలదు.

ఉభయ నగరాలలో చేనేత వస్త్రాలు దొరకే ఏకైక కేంద్రం
ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్
సాంబట్ట స్టేషన్ ఎదురుగా, హైదరాబాద్
మీకు కావలసిన అన్నిరకాల చేనేత వస్త్రాలు అందమైనడిజైన్లలో
ఆకర్షణీయమైన రంగులలోను మావద్ద దొరుకును
(Jamsheed)

సుప్రసిద్ధ చేనేత మిల్లు వస్త్రములకు కేంద్రం
విజై సేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్స్, సుల్తాన్ బజార్, హైదరాబాద్
(A.A.) ఫోన్: 5427

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్రవ్యాదరసము
చిరకాలాజీర్ణములను పోగాట్టును
MA
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
హైదరాబాద్ బ్రాంచ్: 4-1-480, బ్రాడ్‌వే, ఆబిడ్స్‌రోడ్.

హేవిళంబినామ సంవత్సరం
ఆదివారము, మార్చి 9, 1958
ఫాల్గుణబహుళ చవితి
చవితి మ 3-34
స్వాతి రా॥ 9-11
వర్జ్యం ఉ॥ 9-56 మొ॥ 11-26

ఆంధ్ర జనత
ఆదివారం, మార్చి 9, 1958

'శిఖరాగ్ర' ప్రహసనం

ప్రచ్ఛన్న యుద్ధాన్ని నివారించటానికని చెప్పబడుతున్న శిఖరాగ్ర సమావేశం అమెరికన్‌ల ధర్మమా అని తాత్కాలికంగా తిరిగి మళ్ళీ ప్రచ్ఛన్న యుద్ధంలో చిక్కుకొన్నప్పటికీ వాతావరణం మట్టుకు మరీ అంత నిరాశాజనకంగా లేదు.

దీనికి కారణం రష్యన్లు ఒక మెట్టు తర్వాత మరో మెట్టు క్రిందికి దిగి శిఖరాగ్ర సమావేశం నుంచి తప్పించుకొనటానికి అమెరికన్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా అవకాశం ఇవ్వకుండా చెయ్యటమే.

వరస చూస్తే ఇదంతా ఒక విచిత్రమైన ప్రహసనంలా ఉన్నా, శిఖరాగ్ర సమావేశం జరగటం నిజానికి ఇటు రష్యన్లకు గాని అమెరికన్లకు గాని ఉభయులకీ ఇష్టమే. ఐతే ఒకరి పరతులకు ఒకరు అంగీకరించటమా అన్న విషయంలో పట్టుదలలు పెరిగి అసలు లక్ష్యాన్ని ఎవరికివారు వెన్నుపోటు పొడుస్తున్నారు.

విదేశాంగ మంత్రుల సమావేశం వచ్చే నెల ఏప్రిల్‌లో జరగాలనీ, ఆ తర్వాత రెండు మాసాల అనంతరం శిఖరాగ్ర చర్చలు జరగాలనీ రష్యా ఇటీవల చేసిన కొత్త ప్రతిపాదనలనుఅమెరికాఅంగీకరించలేదు. ప్రపంచ ప్రజల విషయం ఎలా ఉన్నా అమెరికా కుడి భుజం అయిన బ్రిటన్, తదితర పశ్చిమ రాజ్యాలవారిని సైతం ఈ వైఖరి ఎన్నో విధాల ఆశ్చర్య పర్చినది. ఐతే ఆ విషయాన్ని వారు పైకి ప్రకటించటానికి వీల్లేదు. అమెరికా ఊపిరి క్రింద బ్రతికే రాజ్యాలుకనుక కిమ్మన్నాస్తి అని ఊరుకోవటమే వారు చెయ్యగలిగిన పని. శిఖరాగ్ర సమావేశం అనే ప్రహసనంలో ఇది మరొక అంతర్నాటకం.

శిఖరాగ్ర సమావేశాన్ని మొదట రష్యా ప్రతిపాదించినప్పుడు పశ్చిమ రాజ్యాల వారు విసిరినపాచికలు అంతా ఎరిగున్నవే. శిఖరాగ్ర సమావేశానికి ముందు దానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవటానికి గాను విదేశాంగ మంత్రుల సమావేశం ఒకటి ఏర్పాటుచెయ్యాలని అమెరికా విదేశాంగ మంత్రిఅన్నాడు. దీన్ని సమర్థించటానికి అతడు చెప్పిన కారణాలు ఏవైనప్పటికీ రష్యన్లు తమ బలాధిక్యతను ఆధారం చేసుకొని సైకిక్కి మాట్లాడుతారేమో అన్న భయం వల్లనే డల్లెస్ ఆ పాచిక విసిరాడు. రష్యన్లు ప్రతిపాదించిన శిఖరాగ్ర సమావేశాన్ని ఏదో ఒక పంకపెట్టి వాయిదా పడేటట్టు చేయటమే డల్లెస్ లక్ష్యం.

కాక పోతే విదేశాంగ మంత్రుల సమావేశానికి అంగీకరించటమే గాక, ఐసెన్‌హోవర్ కోరినట్టయితే శిఖరాగ్రసమావేశాన్ని వాషింగ్‌టన్‌లో జరపడమైనా తమకు అంగీకారమేనని రష్యన్లు ప్రకటించినప్పుడు డల్లెస్ దానిని వ్యతిరేకించటంలో అర్థం ఏమిటి? విదేశాంగ మంత్రులు చర్చించవలసిన విషయాలకు రష్యా ఒక పరిమితిని ప్రతిపాదిస్తున్నదన్న కొత్త సంగీతం వెనుక డల్లెస్ తన వెనుకటి పాచికలనే తిరిగి మళ్ళీ విసిరాడు.

కనుక రష్యా ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయాన్ని గమనించటం అవసరం. విదేశాంగ మంత్రులు ఏ యే విషయాలు చర్చించాలన్న సమస్యపై నిర్ణయం చేయవలసినది కేవలం ఒక్క రష్యా మాత్రమే కాదు. సమావేశంలో పాల్గొన్నవారంతా కలిసి ఉమ్మడిగా పరిష్కరించుకోవలసిన విషయం అది. తన ప్రతిపాదనల్లో ఉన్న ఈ లోపాన్ని గుర్తించి రష్యన్లు మరో మెట్టు కనుక క్రిందికి దిగినట్టయితే శిఖరాగ్ర సమావేశం అనే ఈ ప్రహసనంలో చిట్ట చివరి వినోద ఘట్టాన్ని అతి త్వరలోనే మనం చూడ వచ్చు. డల్లెస్ అప్పుడు ఏం చెప్పేదీ కూడా వినదగిన విశేషమే.

శిఖరాగ్ర సమావేశ స్థలి

సమితి కేంద్ర స్థానంలో జరపడానికి సోవియట్ వర్గాల విముఖత

ఐక్యరాజ్య సమితి (న్యూయార్క్), మార్చి 7

శిఖరాగ్ర సమావేశాన్ని ఐక్యరాజ్య కార్యస్థానమైన న్యూయార్కులో జరపడానికి సోవియట్ వర్గాలవారు విముఖంగా ఉన్నారు. ఐక్యరాజ్య అధినేతల సమావేశం సమితి భవనంలో జరపడం సాధ్యం మాత్రమేగాక, సముచితం గూడానని నిన్న సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్ చేసిన ప్రకటనతో తాము ఏకీభవించడం లేదని వారు సూచించారు. న్యూయార్కులో వాతావరణం కలుషితమై ఉన్నదనీ, అక్కడ వలస వచ్చినవారు విశేషంగా, ఉన్నారనీ, వారు చిక్కులు కలిగించవచ్చుననీ, అభివృద్ధి నిరోధకులు గూడా అక్కడ విశేషంగా ఉన్నారనీ ఈ వర్గీయులు అన్నారు. ఐనప్పటికీ క్రుశ్చేవ్, మార్షల్ బుల్గానిన్ గారలు ఉత్తరోత్తరా న్యూయార్కుకు వచ్చే అవకాశాన్ని వారు తోసి రాజు చేయలేదు. శిఖరాగ్ర సమావేశ ఫలితంగా అమెరికన్ నాయకులు సోవియట్‌లోను, సోవియట్ నాయకులు అమెరికాలోను పర్యటించే అవకాశం యేర్పడవచ్చునని వారు అన్నారు.

వివిధ ప్రభుత్వాల అధినేతలు సమితి ప్రధాన కార్యస్థానంలో సమావేశం కావాలని హేమర్ షెల్డ్ వాంఛిస్తున్నారని అభిజ్ఞ వర్గాలవారు కొంతకాలంగా అంటున్నారు. వచ్చే వారం గాక ఆ పైవారంలో మాస్కో వెళ్ళినప్పుడు ఆయన ఈ విషయాన్ని చర్చించవచ్చునని ఊహించబడుతున్నది.

1957-58 వ సంవత్సరపు పాడి పోటీ

న్యూఢిల్లీ, మార్చి 8

1957-58 వ సంవత్సరపు అఖిల భారత పాడి పోటీ కిందటివారం పరిసమాప్తమయింది. ఈ పోటీ పంజాబు, ఉత్తరప్రదేశ్, బొంబాయి, ఢిల్లీ కేంద్ర పరిపాలిత ప్రాంతాలలో జరిగింది. కేంద్ర గో సంవర్ధన మండలి ఈ పోటీని ఏర్పాటు చేసింది. కాంక్రెజ్, గిల్, హరియానా జాతి పశువులు, ముర్రా జాతి గేదెలు ఈ పోటీలో పాల్గొనవచ్చునని నిర్ణయించబడినది.

ఆయా జాతులకు చెందిన శ్రేష్ఠమైన పశువుల శాలలకు యజమానులకు ప్రథమ బహుమతి క్రింద గో పాల రత్న సర్టిఫికెట్లు, 2000 రూపాయలు నగదు బహుమతులు యివ్వబడతాయి. ద్వితీయ బహుమతులక్రింద యోగ్యతాపత్రాలు, 500 రూపాయలు నగదు బహుమతులు యివ్వబడతాయి.

బొంబాయి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆయా జాతులకుచెందిన పశువులకు అదనంగా నాలుగేసి బహుమతులను ఏర్పాటు చేసింది.

నికొటిన్ లేనిపొగాకు

సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశోధన

పొగాకుతాగడం ఆరోగ్యానికి మంచిదికాదని అంటారు. అయినప్పటికీ లక్షలాది జనం చుట్టలూ, సిగరెట్లు కాలుస్తునే వుంటారు. ఆరోగ్యానికి మంచిదికాదనీ సలహా ఎవరూ వినరు. పొగాకు వల్ల కలిగే ప్రమాదం గురించి తెలిసినప్పటికీ సాధారణంగా ఎవరూ యీ అలవాటును మానుకోలేరు. పొగాకులో గల అత్యంత విషపు ఆల్కలాయిడ్‌లలో నికొటిన్ అనే విషపదార్థం కూడా వొకటి.

ప్రతి మొక్కకూ వేళ్ళు వుంటాయని అందరికీ తెలిసినదే. మొక్క జీవితంలోనూ, పెరుగుదలలోనూ వేళ్ళు చేసే పని ఏమిటనే విషయంగురించి ఇటీవల వరకూ శాస్త్రజ్ఞులు, యీ వేళ్లు మొక్కకు భూమిలోంచి ఆహారం నీరు, ఖనిజ పదార్థాలు అందిస్తాయని భావిస్తూ వుండేవారు.

రచన:
ఎస్, గ్లుబొకోవ్‌స్కీ

కాని, అకెడిమిషియన్ ఎ షుముక్, ఎ. స్మిర్నోవ్, జి. ఇలిన్ అనే శాస్త్రజ్ఞులు అనేక సంవత్సరాలపాటు పరిశోధనలు జరిపి, చెట్టుయొక్క వేళ్ళు అత్యంత ముఖ్యమైన ఆర్గానిక్ మిశ్రమ పదార్థాలను తయారు చేసే ఒక విధమైన లేబొరేటరీ వంటివని నిరూపించాయి. ఈ మిశ్రమ పదార్థాలు అక్కడ నుండి తక్కిన చెట్టు అంతటికీ అందించ బడతాయి.

ఈ పరిశోధనల చరిత్ర సారాంశం పరిశీలిద్దాము. పొగాకు వాణ్యంలో మంచికీ, చెడ్డకీ కారణమయే పదార్థాలేవో నిర్ధారణ చేయడానికి దానిని వివిధ గుణాలకు (అంటే దాని వాసన, రుచి, బలము మొదలైనవి) గల కారణాలేమిటో తెలుసుకోడానికి పొగాకు యొక్క రసాయనిక సమ్మేళనాన్ని పరిశీలించడంతో యీ పరిశోధనలు ఆరంభమయాయి. పొగాకు మొక్కలో వుండే జీవసంబంధమైన ద్రావకాల (ఆర్గానిక్ ఏసిడ్స్) సమ్మేళనాన్ని నిర్ధారణ చెయ్యడానికి కూడా పరిశోధనలు జరిగాయి.

ఈ పరిశోధనల ఫలితంగా సోవియట్ శాస్త్రజ్ఞులు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలకు వచ్చారు. తొలిసారిగా పొగాకు నుండి సిటిక్ ఏసిడ్‌ను తయారు చేసే పద్ధతి కనిపెట్టబడింది. రసాయనిక పదార్థాలు వేసి దాని హానికర మైన గుణాలను పోగొట్టేరు. ఈ పరిశోధనల నిటి ఫలితంగా ప్రపంచ మంతటిలో మొట్ట మొదటి సారిగా సోవియట్ దేశంలో నికొటిన్ లేని పొగాకు పండించ బడింది.

టొమాటా వళ్ళలో నికొటిన్ లేకపోయినప్పటికీ, వీటికి పొగాకుకూ దగ్గర సంబంధముందని తెలుసుకోవాలి. టొమాటా కొమ్మలు పొగాకు మొక్కకు అంటుకట్ట బడ్డాయి. టొమాటా కొమ్మలు బాగా పెరిగి మంచి ఎరటి టొమాటా పళ్ళు పండేయి. వాటిలోనూ, చెట్టంతటా కూడా నికొటిన్ కనిపించింది.

టొమాటో వేళ్ళకు పొగాకు మొక్కను అంటుకడితే ఫలితం యింకొక విధంగా వుంది. పొగాకు బాగా పెరిగింది. ఆకులలో మాత్రం నికొటిన్ లేదు. ఈ పరిశోధనల వల్ల, పొగాకు మొక్కలలో వుండే నికొటిన్ గాని వేళ్ళలో తయారవుతుందని స్పష్టమైంది. ఈ విధంగా నికొటిన్ ఎక్కడ తయారయేదీ కనుగొనబడింది.

మొదట సారిగా నికొటిన్ లేకుండా పొగాకును పండించిన జి. ఇలిన్ అనే శాస్త్రజ్ఞుడు, ఆల్కలాయిడ్స్ వుత్పత్తి గురించి, అవి ఏర్పడే పద్ధతుల గురించి, మొక్క పెరుగుదలలో వాటి పాత్ర గురించీ పూర్తిగా తెలుసుకోడానికి కృషి సాగిస్తున్నాడు.

సోవియట్ శాస్త్ర విజ్ఞానపరిషత్తుకు సంబంధించిన జాన్ జీవరసాయినిక సంస్థలో యిటీవల రేడియో ధార్మిక ఐసోటోపుల వినియోగంతో పరిశోధనలు జరిగాయి.

పొగాకు మొక్క వేళ్ళలోనే నికొటిన్ తయారవుతుందనే యీ పరిశోధనలు కూడా వెల్లడించాయి.

దురదృష్ట వశాత్తూ నికొటిన్ లేని పొగాకు లక్షణాలు అనువంశికంగా ఏర్పడవు. కేవలం అంటు కట్టడం ద్వారా మాత్రమే యీ పొగాకును పండించాలి.

మున్ముందు నికొటిన్ శాస్త్ర ప్రవీణులు, పొగాకు యొక్క యీ కొత్త గుణం అనువంశికంగా ఏర్పడేటట్టు చేయగలరేమో చూడాలి. ఈనాడు సోవియట్ దేశంలో, సాధ్యమైనంత తక్కువ నికొటిన్ గల పొగాకును పండించడానికి సాగే పరిశోధనాలలో మొక్కలను ఎంపిక చేసే పద్ధతి విరివిగా ఉపయోగించబడుతుంది.

నికొటిన్ లేకపోవడంవల్ల పొగాకు రుచి మారిపోదని కొందరు ప్రవీణులు భావిస్తున్నారు.

భారతదేశానికి అమెరికా అప్పు

చర్చలు జరపడానికి ఎగుమతి–దిగుమతి బ్యాంక్ ప్రతినిధుల రాక

బొంబాయి, మార్చి 7

అమెరికానుంచి ఎగుమతి దిగుమతి బ్యాంక్ ప్రతినిధివర్గ సభ్యులునలుగురు నేటి రాత్రి విమానంలో రోమ్ నుంచి ఇక్కడికి వచ్చారు. మరొక సభ్యుడు తరువాత వస్తాడు.

ఈ ప్రతినిధివర్గబ్యాంక్ డైరెక్టర్ హార్వార్డ్ ఆరే, అప్పుల శాఖ ప్రధానాధికారి రేమాండ్ జోన్స్, ఆర్థిక శాస్త్రజ్ఞుడు వాషింగ్టన్, ఇంజనీర్ మూరోమెన్ గారలతో కూడుకొని ఉన్నది.

అమెరికా భారతదేశానికి ఇస్తున్న 22 1/2 కోట్లడాలర్ల అప్పు విషయమై వాషింగ్టన్‌లోఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ వి. నెహ్రూతో తాము మాట్లాడామనీ, ఢిల్లీలో చర్చలు సాగించబడతవనీ హార్వార్డ్ ఆరే విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీలోని భారత ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపి ఈ అప్పును ఈ దేశానికి శీఘ్రంగా అందజేయడానికి అతి సులువైన మార్గాలను నిర్ణయిస్తుందని ఆయన అన్నారు.

ఈ అప్పులు ఏప్రాజెక్టులకు నియోగించ బడనున్నవో ఆ ప్రాజెక్టులను గూడా తాము దర్శించి, వాటివిషయమై స్వయంగా సంగతులు తెలుసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ రాయబారవర్గ సభ్యులు రేపు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళుతారు.

శిఖరాగ్ర సమావేశం విషయమై అమెరికా వైఖరి

మార్షల్ బుల్గానిన్ విమర్శ

మాస్కో, మార్చి 7

సోవియట్ ప్రధాని మార్షల్ నికోలాయ్ బుల్గానిన్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు ఒక కొత్త ఉత్తరం వ్రాస్తూ శిఖరాగ్ర సమావేశాన్ని ఆలస్యం చేసే ఎత్తులను అమెరికా వేస్తున్నదని ఆరోపించారు.

ఈ లేఖ నేటి రాత్రి ఇక్కడ ప్రచురించబడింది. రష్యాకు అంగీకారం కావని విశదంగా కనిపిస్తున్న సమస్యలను శిఖరాగ్ర సమావేశ కార్యక్రమ పట్టికలో చేర్చాలని అమెరికా సూచిస్తున్నదని ఆయన ఈ లేఖలో ఆరోపణ చేశాడు. ఐనప్పటికీ శిఖరాగ్ర సమావేశంలో ఏ సమస్యలను చర్చించడానికి రష్యా సిద్ధంగా ఉన్నదో ఆ సమస్యల జాబితాను ఆయన ఇచ్చాడు. అంతరిక్షంలో సైనిక చర్యలను నిషేధించడాన్ని గూర్చి చర్చించడానికి రష్యా సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నాడు.

ఈ విషయాన్ని మొదట సూచించింది పాశ్చాత్యరాజ్యాలే. ఐనప్పటికీ ఈ లేఖలో ఈ విషయానికిన్నీ, ఇతర దేశాలలో సైనిక స్థావరాలను రద్దు చేయడానికిన్నీ ముడిపెట్టబడుతున్నది. ఈ సంబంధాన్ని గూర్చి వారు సవిస్తారంగా తెలువడంలేదు.

ఫిబ్రవరి 15వ తేదిన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వ్రాసిన లేఖకు సమాధానరూపమైన మార్షల్ బుల్గానిన్ క్రొత్త లేఖను నిన్న వాషింగ్‌టన్‌లోని సోవియట్ రాయబారి మిఖయిల్ మెస్నికోవ్ అమెరికన్ వైదేశికశాఖ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్‌కు అందజేశారు. గతవారం మెస్నికోవ్ అందజేసిన పత్రంలోని ముఖ్య అంశాలే ఈలేఖలో ఉన్నాయి.

శిఖరాగ్ర సమావేశం జరిగే వరకు బ్రిటన్‌లోనూ, పశ్చిమ ఐరోపాలోనూ రాకెట్ స్థావరాలను యేర్పరిచే సన్నాహాలు మానాలని ఈ సందేశం కోరుతున్నది.

పశ్చిమ ఐరోపా దేశాల రాజకీయ పరిస్థితులను గూర్చి గాని, జర్మనీ పునరేకీకరణను గూర్చి గాని శిఖరాగ్ర సమావేశంలో చర్చించడానికి రష్యా సిద్ధంగా లేదని లేఖ పునరుద్ఘాటిస్తున్నది.

తాను ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ శిఖరాగ్ర సమావేశం విషయమై ఈ విధంగా ఒకరి అభిప్రాయాలను ఒకరికి తెలుపుకోవడం చాలా ప్రాముఖ్యం వహించే విషయమనీ, సంభాషణకు సన్నాహాలు చేయడానికి అది చాలా దోహదం చేస్తుందని మార్షల్ బుల్గానిన్ అన్నాడు.

జమ్మూ, మార్చి 7

పూంఛ్ సరిహద్దు భాగంలో ఉన్న మెంధార్ అనే ప్రాంతంవద్ద ఇద్దరు పాకిస్తానీయులు అరెస్టు కాబడ్డారు.

భారా బొగ్గుగని ప్రమాదం

శ్రీ టి. పి. సింగ్‌చే విచారణ

న్యూఢిల్లీ, మార్చి 7

ఫిబ్రవరి 20 వ తేదీన ధన్‌బాద్ వద్ద కేంద్ర భారా బొగ్గుగనిలో జరిగిన ప్రమాదానికి కారణాలేమిటంటే విచారించే నిమిత్తం కోసి ప్రాజెక్టు ప్రధాన పరిపాలనా నిర్వాహకుడు శ్రీ టి పి సింగ్ ఐ. సి. యస్. ను ఇండియా ప్రభుత్వం నియమించింది. ఈ ప్రమాదం సందర్భంలో గనిలో నీళ్ళు ప్రవహించి, 23 మంది అదృశ్యమైపోయారు. ఈ ప్రమాదం విచారణ సందర్భంలో ఈ క్రింది వ్యక్తులను అధికారులుగా ప్రభుత్వం నియమించింది:

1. శ్రీ జయపాల్ సింగ్. ఎం.పి
2. శ్రీ బి. పాచ్. ఇంజనీరు, బొగ్గుగనుల సూపరింటెండెంటు, టిస్కో లిమిటెడ్, జియల్గోరా పోస్టుఆఫీసు, మయూర్‌భంజ్ జిల్లా.

ప్రభుత్వ రవాణా సంస్థ

ఒకటి రెండు రోజుల్లో అవతరణ

న్యూఢిల్లీ, మార్చి 7

ప్రభుత్వ రవాణా కార్పొరేషన్‌ల ఒకటి రెండు రోజుల్లో నెలకొలుపబడుతుందని సోకా మంత్రి శ్రీ రేబహారా దూర్ నేడు లోక్ సభలో వెల్లడించారు.

ఇతర విషయాలతోటు రెండు లేక అంతకంటె ఎక్కువ ఉపరాష్ట్రాలలో అందరికీ సమిష్టిగా వర్తించేటట్టు ఉన్న రోడ్డు లేక, మరే ప్రాంతంలోనైనా గాని మోటారు వాహనాలు నడపటాన్ని క్రమబద్ధంచేసే అభివృద్ధి పర్చటం ఈ సంస్థ కార్యక్రమాలలో ముఖ్యమైనది.

1957లో ఇండో-బ్రిటిష్ వ్యాపారం: ఒక సమీక్ష

ఇండో-బ్రిటిష్ వ్యాపారం ఇటీవల కొన్ని సంవత్సరాల నుంచీ జాగ్రత్తగా పెరుగుతున్నది. 1957లో ఇది దాదాపు 3340 లక్షల పౌన్లు ఉండి రికార్డు స్థాయికి చేరుకొన్నది. 1956 నాటి దానికంటే ఇది 250 లక్షల పౌన్లు ఎక్కువ. 1955 నాటి దాని కంటే 450 లక్షల పౌన్లు ఎక్కువ.

ఇండియాకు వెళ్ళిన బ్రిటిష్ ఎగుమతులలో ముఖ్యమైనవి ఏమిటంటే అన్ని రకాల యంత్ర పరికరాలు రసాయనిక వస్తువులు, ఇనుము ఉక్కు సామాన్లు, లోహ సామగ్రులు, రోడ్లు, బండ్లు, విమానాలు, ఇండియానుంచి బ్రిటన్ తెప్పించుకొన్న వాటిల్లోముఖ్యమైనవి తేయాకు, తోళ్లు వాటి ఉత్పత్తులు ప్రత్తి నూలు, వస్త్రాలు, ఇతర నేత వస్తువులు.

1957 లో ఇండో-బ్రిటిష్ వ్యాపారానికి సంబంధించిన ఈ క్రింది సమీక్షకు బ్రిటిష్ 'ట్రేడ్, నావిగేషన్ ఆర్కైవ్‌ల్లో' ఇవ్వబడిన అంకెల వివరాలు ఆధారం.

మొత్తం వ్యాపారం

1957లో ఇండియా బ్రిటన్‌లమధ్య జరిగిన మొత్తం వ్యాపారం విలువ దాదాపు 3340 లక్షల పౌన్లు ఇది 1956లో 3090 లక్షల పౌన్లు, 1955లో 2890 పౌన్లు ఉన్నది. 1957లో ఇండియాకు వెళ్ళిన బ్రిటిష్ ఎగుమతులు 1760 లక్షలపౌన్లు విలువ మేరకు ఉన్నాయి. ఇది 1956 నాటిదానికంటే నూటికి 4.7 వంతులు. 1955 నాటిదానికంటే నూటికి 86 వంతులుఎక్కువ.

ఇండియానుంచి బ్రిటన్ వచ్చిన దిగుమతులు మొత్తం విలువ 1957లో 1570 లక్షల పౌన్లు ఉన్నది. ఇది 1956 నాటి దానికంటే నూటికి 11 వంతులు ఎక్కువ 1955 నాటి దానికంటే నూటికి 1.2 వంతులు తక్కువ.

ఇండియాకు బ్రిటిష్ ఎగుమతులు

1957లో, ఇతర అన్ని దేశాలకు వెళ్ళిన బ్రిటిష్ ఎగుమతుల మొత్తంలో నూటికి 5.2 వంతులు ఇండియాకు వచ్చినాయి. బ్రిటిష్ ఎగుమతులకు ఇండియా నాల్గవ పెద్ద మార్కెటుగా ఉంది. ఆ సంవత్సరం ఇండియాకు బ్రిటన్ నుంచి 670 లక్షల పౌన్ల విలువ గల యంత్ర సామగ్రులు వచ్చినాయి. ఇది 1956 నాటి దానికంటే 10 లక్షల పౌన్లు ఎక్కువ ఇండియాకు బ్రిటన్ నుంచి వచ్చిన మొత్తం సరుకులలో ఇది నూటికి 38వంతులు ఉంది.

రోడ్డు బండ్లు, విమానాల ఎగుమతుల విలువ 1956లో 120 లక్షల పౌన్లనుంచి, 1957లో 210 లక్షల పౌన్లకు పెరిగింది. లోహపు ఉత్పత్తుల ఎగుమతులు కూడ 160 లక్షల పౌన్ల నుంచి 170 లక్షల పౌన్లకు పెరిగినాయి.

పెట్రోలియం ఎగుమతులు 20లక్షల పౌన్లు, శాస్త్రీయ పరికరాల ఎగుమతులు దాదాపు 30 లక్షల పౌన్లు ఉన్నాయి రసాయనిక వస్తువుల ఎగుమతులు 1956లో 180 లక్షల పౌన్ల నుంచి, 1957లో 160 లక్షల పౌన్లకు తగ్గినాయి. ఇనుము ఉక్కు సామాన్లు కూడ 160 లక్షల పౌన్ల నుంచి 130 లక్షల పౌన్లకు తగ్గినాయి. రైల్వే బండ్ల ఎగుమతులు 60 లక్షల పౌన్ల నుంచి 55 లక్షల పౌన్లకు తగ్గినాయి.

ఇండియానుండి బ్రిటన్ దిగుమతులు

1957లో ఇండియా నుంచి బ్రిటన్ తెప్పించుకొన్న దిగుమతులు, బ్రిటన్‌కు వచ్చిన మొత్తం దిగుమతులలో నూటికి 1.8 వంతులున్నాయి. ఇది 1956 లో నూటికి 3.6 వంతులు. 1955లోనూటికి 4 వంతులు ఉన్నది. 1957లో బ్రిటన్‌కు ఎగుమతి చేసిన దేశాలన్నిటిలోను ఇండియా 5వ పెద్ద దేశంగా ఉంది. అంతకుముందటి సంవత్సరం ఇండియా ఆరవ పెద్ద దేశంగా ఉంది.

1957లో బ్రిటన్‌కుఇండియా పంపిన వస్తువులన్నిటిలోకి తేయాకు ప్రథమ స్థానంలో ఉంది. ఇది, ఇండియా ఎగుమతి చేసిన మొత్తం వస్తువులన్నిటిలో నూటికి 53 వంతులుంది ఆ సంవత్సరం ఇండియా మొత్తం 840 లక్షల పౌన్ల విలువగల తేయాకును బ్రిటన్‌కు పంపింది. ఇండియా నుంచి బ్రిటన్ తెప్పించుకొన్న తోళ్ళు, వాటి ఉత్పత్తుల విలువ 1956లో 110 లక్షల పౌన్ల నుంచి 1957లో 130 లక్షల పౌన్లకు పెరిగింది. ప్రత్తి నూళ్ళ దిగుమతులందు 20 లక్షల పౌన్లు పెరుగుదల వచ్చింది. ఇతర నేత వస్తువుల దిగుమతులు దాదాపు స్థిరంగా ఉన్నాయి. పొగాకు, వాటి ఉత్పత్తుల దిగుమతులు 1956 లో 80 లక్షల పౌన్ల నుంచి 1957 లో 70 లక్షల పౌన్లకు తగ్గినాయి.

1957 లో ఇండియాకు వచ్చిన బ్రిటిష్ ఎలెక్ట్రిక్ సామగ్రులు 670 లక్షల పౌన్ల విలువ మేరకు ఉన్నాయి ఇది ఆకిందటి సంవత్సరం కంటే దాదాపు 10 లక్షల పౌన్లు ఎక్కువ.

మాంచెస్టర్‌లో భారత అధ్యాపకుని పరిశోధన

కొలంబో ప్రణాళిక ఫెలోషిప్ కింద రెండు సంవత్సరాలనుంచీ మాంచెస్టర్ యూనివర్సిటీలో, ఎక్స్‌రే క్రిస్టాలజీ గురించి నేర్చుకొంటున్న సచీంద్ర నాథ దత్తా అనే లక్నో యూనివర్సిటీ భౌతిక శాస్త్రాధ్యాపకుడు, మరొక సంవత్సరం పాటు తన విద్యాభ్యాసాన్ని పొడిగించుకొన్నాడు. ఈఅదనపు సంవత్సర కాలంలో అతడు ఆ యూనివర్సిటీ నుంచి పి. హెచ్. డి, డిగ్రీ పొందాలని ఆశిస్తున్నాడు. 1959 ఏప్రిల్‌లో లక్నో తిరిగి రావటానికి ముందు అతడు ఆక్సుఫర్డ్, కేంబ్రిడ్జి, లివర్‌పూల్ లను సందర్శించాలని ఆశిస్తున్నాడు.

హిందీ యోగ్యతా పత్ర వితరణోత్సవం

జనగామ, మార్చి 8

జనగామ హిందీ ప్రేమి మండలి యాభైమూన్యాన మార్చి 9 వ తేదీ సాయంత్రం 8 గంటలకు యువజన గ్రంథాలయంలో యోగ్యతా పత్ర వితరణోత్సవం జరుగుతుంది. శ్రీ హార్కారే వెంకట శ్రీనివాసరావు గారు అధ్యక్షత వహిస్తారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వెంకటేశ్వర (మిగిలిన 8వ పేజీలో)

ఆల్ఫా హోటల్
రెస్టారెంట్ & బేకరీ



రైల్వేస్టేషన్ ఎదురుగా, సికింద్రాబాద్

4 వ సంయుక్త వారం
ఈగల్ ఫిల్మ్స్ వారి
ముజిరిమ్

రాగిణి, పద్మిణీదేవి, శుభశ్రీ, కమల్‌కపూర్, శశికపూర్, జానీవాకర్
జుమురుద్ మినర్వా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
- మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ -
(Trupix)

రేపు వారం !

నిన్న ఎల్లుండి నుండి, నర్మద, బలరాజ్ సాహనీ, పద్మినీదేవి, పృథ్వీరాజ్, మనోహర్ కృష్ణ
దీపక్ హైదరాబాద్
ఆటల సమయాలు:
3-30, 6-30, 9-30
- నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ -
(Cima)

300 ఏళ్ళనాటి కెప్లర్ సూత్రాలు

ఉపగ్రహ శాస్త్రవేత్తలకు ఉపయోగ పడుతున్న వైనం

వాషింగ్‌టన్, మార్చి 8

సూర్యుని చుట్టూ గ్రహాల గమన మార్గాలను గురించి 300 సంవత్సరాల క్రిందట జాన్ కెప్లర్ అనే ప్రఖ్యాత జర్మన్ శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన మూడు సూత్రాలు, ఈనాడు అమెరికన్ శాస్త్రవేత్తలు ఉపగ్రహ మార్గాన్ని సరిగా కనిపెట్టడానికి మిక్కిలి ఉపకరిస్తున్నాయి.

భూ ప్రదక్షిణ చేస్తున్న ఉపగ్రహం ద్వారా సరియైన సమాచారాలను తెలిసికోవాలంటే, దాని గమన మార్గాన్ని సరిగా తెలుసుకోవడం శాస్త్రవేత్తలకు చాలా అవసరం.

ఉపగ్రహ మార్గాన్ని సరిగా కనిపెట్టడానికి మొట్టమొదట దానిని 12 ప్రాంతాలలో ప్రత్యేకమైన కెకర్-నన్ కెమెరాలతో ఫోటోలు తీశారు. ఇవి ఒక దాని కొకటి దూరంగా ఉన్న ప్రాంతాలు. వీటిని బట్టి తెలిసిన మార్గం, అనేక డజనుల దేశాలలో ఉన్న వేధశాలలు పంపిన సమాచారాలను బట్టి లెక్క కట్టిన మార్గంతో సరిపోయింది.

ఈ విధంగా ఉపగ్రహం ఏ సమయంలో ఎక్కడ ఎంత ఎత్తున ఎగురుతున్నదో శాస్త్రవేత్తలకు తెలవడంతో, వారు దాని మార్గం కనిపెట్టారు. ఇందుకు వారికి కెప్లర్ సూత్రాలు ఉపకరించాయి. ఈ సూత్రాలు సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలకు ఏ విధంగా వర్తిస్తాయో, ఉపగ్రహానికి కూడా సరిగా అదే విధంగా వర్తిస్తాయి.

భూమి యొక్క మధ్య కేంద్రం ఉపగ్రహపు అండాకార మార్గానికి కేంద్రంగా అన్నదని శాస్త్రవేత్తలు కెప్లర్ సూత్రాలను వర్తింపచేసి గ్రహించారు. భూమి చుట్టూ ఉపగ్రహం ఒకసారి ప్రదక్షిణ చేయడానికి ఎంత కాలం పట్టుతున్నదో శాస్త్రవేత్తలకు తెలుసుగనుక, సగటున దాని వేగమెంతో తెలుసుగనుక, భూమధ్య కేంద్రం నుంచి ఉపగ్రహం సగటున ఎంతదూరంలో ఉన్నదీ లెక్కలు కట్టారు.

బంజరు భూముల సముద్ధరణకు కేంద్ర ట్రాక్టరు సంస్థ ప్రశంసనీయ కృషి

ఒక మెకానిక్–డ్రైవరు అనుభవాలు

కేంద్ర ట్రాక్టరు సంస్థకు చెందిన సాంకేతిక సిబ్బందిలోని విశేషానుభవజ్ఞుడైన ఒక మెకానిక్-డ్రైవరు ఈ సంస్థ నిర్వహించే అనేక కార్యకలాపాలలో పాల్గొన్నాడు. ఆయనది ఢిల్లీకి చేరువలో వున్న ఒక చిన్న గ్రామం. ఆయన వయస్సు 40 సంవత్సరాలు. ఆయన 1947 లో కేంద్ర ట్రాక్టరు సంస్థలో చేరాడు. అంతకు ముందు ఐదు సంవత్సరాలుసైన్యంలో పనిచేశా

క్లిపన్‌గంజ్ లోని ఆర్యసమాజ్ పేదురుగా హంగామా!

నాకుమారుడు. గుప్త ఫార్మాలో ఉద్యోగి అయిన నర్సిమ్మా పిచ్చివాడై ఈ మేనెలదినుంచి, ఆమేద పీఠదినుంచిఉరుకుతూగొడవచేయడంవల్ల పేటంతా ఖంగారు పడినది. కాని రాజ వైద్య పండిట్ మనోహర్‌లాల్ మిశ్రా, హుస్సేనీ ఆలమ్ పిచ్చ ఆసుపత్రి, చౌక్ మైదాన్ ఖాన్, హైదరాబాద్ వారి 46రోజుల చికిత్సతోనయమైంది. 8మాసాలచికిత్సతో పూర్ణారోగ్య వంతుడయ్యాడు. చికిత్సకైన ఖర్చు 10 రోజులకు రు 25.

వెంకట్రామయ్య దర్జి, క్లిపన్‌గంజ్, హైదరాబాద్.

4 వ దిగ్విజయ వారం!

ప్రొఫెసర్ విగిన్ రాజుగారి

గ్రేట్ హెర్‌క్యులియన్ సర్కస్

(ఆసియాలోని పెద్ద సర్కసులలో ఒకటి)

పుట్లీబౌలీ మైదానంలో హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

రేట్లు: 2–40, 1–80, 1–20, 0–60

స్త్రీలకు ప్రత్యేకంగా వర్దా ఏర్పాట్లు కూడా గలవు.

(Sunshine)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ

పెండరు నోటీసు సవరణ ఎక్స్టెన్షన్

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద పోలీసుల భవనాల నిర్మాణానికి ఎ, బి, తరగతుల కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన పెండర్లు, దిగువ సంతకము చేసిన అధికారిచే కోరబడుచున్నవి.

వ. సం.	గ్రూపు పేరు	పెండర్లు స్వీకరించుటకు తుదిగడువు	మార్కవుట్ తేదీ లగాయతు పూర్తి చేయవలసినకాలపరిమితి
1.	1వ గ్రూపు-యాకూత్‌పురా	17-3-58	11 నెలలు
2.	3వ గ్రూపు-గోపాలపురం, సికింద్రాబాద్	,,	10 ,,
3	7వ ,, బీగంపేట	,,	11 ,,
4.	8వ ,, ,,	,,	12 ,,
5.	2వ ,, కార్వాన్	,,	11 ,,
6.	4వ ,, గోషామహల్	,,	11 ,,
7.	5వ ,, ,,	,,	11 ,,
8.	6వ ,, ,,	,,	11 ,,

సం. జఫీర్ మొహియుద్దీన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. స్పెషల్ బిల్డింగ్స్ డివిజను నెం. 2.

ఆంధ్ర ప్రదేశ్, మలక్‌పేట, హైదరాబాదు-దక్కన్.

బస్సు ప్రయాణీకుల అపహరణ

బందిపోటుదొంగల దురాగతం

భోపాలు, మార్చి 7

ప్రసిద్ధబందిపోటు దొంగ అమ్మాలాల్ ముఠాకు చెందిన దొంగలు బస్సులో ప్రయాణంచేస్తున్న పది మందిని ఎత్తుకొనిపోయినారని గత రాత్రి ఇక్కడికి వార్త వచ్చింది. ఈ సంఘటన శివపురిజిల్లాలో, చోర్‌పూర పోలీసు స్టేషన్ క్రిందఉన్న గారాఘర్ గ్రామంవద్ద జరిగినది. ఈ పదిమందిలో ఇద్దరిని బందిపోటు దొంగలు నేటి ఉదయం విడుదల చేశారని వార్త తెలుపుతున్నది. ఆ ప్రాంతంలోని అన్ని పోలీసు స్టేషన్లకూ ఈ వార్త తెలుపబడింది. తక్కిన 8 మంది ప్రయాణీకులతోసం అదనపు పోలీసు దళాలు గాలిస్తున్నవి.

హోలీ పండుగ సందర్భాన 40,50 మంది వనభోజనానికిగానుశివపురినుంచి ఒక ప్యాసింజరు బస్సులోగారాఘర్‌కు వెళ్ళారు. వనభోజనాలైన తర్వాతఒక దేవాలయాన్ని దర్శించి వారు తిరిగి వస్తూఉండగా తోవలో ఒకబందిపోటు దొంగల ముఠాబస్సునాపిప్రయాణీకుల నందరినీ దించివేశారు. దొంగలు ప్రయాణీకులలో 10 మందిని ఎంచుకొని వారిని ఆ బస్సులోనేఎక్కడికో తీసుకొని పోయినారు. తక్కిన వారిని రోడ్డు మీద వదలివేశారు. ఇలా వదలి వేయబడినవారు శివపురికి నడిచి వచ్చి జరిగిన సంగతి ని పోలీసులకు తెలియజేశారు. సమాచారం తెలియగానే జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పోలీసులతో అక్కడికి వెళ్ళాడు. బందిపోటు దొంగలు నడిపించుకు పోయినబస్సు దొరికిందని ఇక్కడికి వచ్చిన కట్టకడపటి వార్తలు తెలుపుతున్నవి.

అపహరించబడిన 10 మంది ప్రయాణీకులలో ఇద్దరు నేటి ఉదయం విడుదల చేయబడినారు. తక్కిన వారు ఇంకా కనబడలేదు.

వెండి, బంగారం ధరలు

దెబ్బడ భూమయ్య నారాయణ వెండి, బంగారం నగల వర్తకులు సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్-వ. ఫోన్ 5260

తేజాపు బంగారం	118-
కిసాన్ మార్కు కిళ్ళలు	118-25
వెండి తు॥ 100 కి	198-50
వెండి తు॥ 1 కి	1-98
నవరసు	72-00

వార ఫలాలు

9-3-58 నుంచి 15-3-58 వరకు

టి. యస్. పి. శాస్త్రి

గ్రహస్థితి:- రవి 14 వరకు కుంభం 15 మీనం, చంద్రుడు తుల, వృశ్చికం, ధనుస్సు, మకరములలో, కుజి, శుక్రులు మకరం, బుధుడు మీనం, గురు రాహువులు తులలో, శని ధనుస్సులో కేతువు మేషం.

మేషం

(అశ్విని; భరణి; కృత్తిక 1)

ఈ వారంలో పూర్తిగా చిక్కులు తొలగిపోయి కార్యసాధనకు కావలసిన సాధన సంపత్తి ఏర్పడుతుంది. చిక్కులు పూర్తిగా తీరిపోయే సావకాశం కల్గుతుంది. వారాంతంలో ఒక విషయంలో అనుమానాలు కల్పించుకుంటారు. భార్యా వర్గపు బంధువుల వల్ల ఉపకారం పొందుతారు. డబ్బు రాబడి బాగా ఉంటుంది. దూర ప్రయాణాలు చేస్తారు. అధికార్ల వల్ల ఉపకారం పొందుతారు. సంఘ రాజకీయాలకు చాలా అనుకూల కాలం. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. సంతాన సుఖం పొందుతారు. దేవతా కార్యాలు నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగాఉంటవి. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును. 9నుంచి 12 బంధు మిత్ర విరోధం, అకాల భోజనం, ప్రయాణాలు, మోసగింపబడుట. 13, 14, 15 కార్యజయం సంతోషం, ధనలాభం, సంఘ గౌరవం.

వృషభం

(కృత్తిక 2, 3, 4; రోహిణి; మృగశిర 1, 2)

మీ పరిస్థితులు సమయానుకూలంగా చక్కబడతవి. మీరు స్నేహితులను ఆప్యాయతనుఆదరించి సంతోషపడతారు. డబ్బు ఖర్చు కూడా చేస్తారు. శుభ కార్యాలోచనలు నిర్ణయానికి వస్తవి. శత్రుజయం కలుగుతుంది. కుటుంబ పెద్దలతో స్థిరాస్తివిషయాలలో వివాదాలు కలిగే సావకాశముంది. మీరు అనుమానాలతో ముందేదో అవకారం జరుగుతుందేమోనని అనవసరంగా ఆలోచనలు చేయడం మంచిది కాదు. స్థిరాస్తి పెంపుదల అవకాశాలు కన్పిస్తున్నవి. సంఘవ్యవహారాలకు దూరంగా ఉండడం అవసరం. పుణ్యకార్యాలు నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలలో గవర్నమెంటు వల్ల కొన్ని చికాకులు రావచ్చు. ఉద్యోగం మామూలుగా నిర్వహింపబడుతుంది. 9 నుంచి 12 దైవానుకూలం, బంధుమిత్ర గోష్ఠి, చందాలు ఇచ్చుట, స్త్రీ సహాయం 13, 14, 15 కార్యజయం, ఆరోగ్యం, ఉద్యోగ భయం.

మిథునం

(మృగశిర 3, 4; ఆరుద్ర; పునర్వసు 1, 2, 3)

మీరు అంచనాలు వేసుకుని ఇప్పుడు అప్పుడు అవుతాయనుకున్న పనులు సమయానికి కాకపోవడం వల్ల చికాకు కలుగుతుంది. డబ్బుకూడా రావలసిన సమయానికి చేతికందదు. ఖర్చులలో లోటేమీ ఉండదు. అనారోగ్యాల వల్ల కొంత చికాకు కలుగవచ్చు. పిల్లల చదువు సంధ్యలు మనస్సుకు తృప్తి కలిగించును. దైవ ప్రార్థన కొంతవరకు మీకు సహాయ పడుతుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలు అశాంతి కలిగించును. స్థిరాస్తి వల్ల పేచీలు వచ్చే సావకాశముంది. మీ మనసులో ఉన్న ఆందోళన పోగొట్టే వ్యక్తులకు చెప్పకోవద్దు. వృత్తి వ్యాపారాలు లాభం ముందు లాభించును. ఉద్యోగంలో సుఖం ఉండదు. 9, 10 మనోధీరత సోమరితనం, సంతాన చింత. 11నుంచి 14 సౌఖ్యం, ధనలాభం, దేవతా కార్యాలు, సంఘ మర్యాద. 15 అనారోగ్యం, గాయములు, అకాలభోజనం

కర్కాటకం

(పునర్వసు 4; పుష్యమి; ఆశ్లేష)

ఈ వారం మీకు అన్ని విధాల యోగదాయకంగా ఉంటుంది. మీరు చేసే ప్రయత్నాలు ఫలితానికి వస్తవి. మీ ప్రయత్నం లేకుండా ఒక గొప్ప వ్యక్తి మీకు సహాయంచేస్తాడు. ఆదాయం అభివృద్ధిగా ఉంటుంది. సంఘ రాజకీయాలలో పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. దూరపు ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఆనందంగా కాలక్షేపం జరుగుతుంది. పిల్లల శుభకార్యాలోచనలు ఒక నిర్ణయానికి వస్తవి. వస్తువాహనాలు సంపాదించగల్గుతారు. శత్రుజయం కల్గుతుంది. డబ్బుఖర్చు తగ్గించలేరు. వృత్తివ్యాపారాలు లాభించును. ఉద్యోగంలో సంతోషంగా గడిచిపోతుంది. 9నుంచి 12 సందేహాలు, మనో చాంచల్యం, సోమరితనం, కార్యాలస్యం, 13, 14 15 సంతోషం, గౌరవం, ధనలాభం, శుభవార్త.

సింహం

(మఘ; పుబ్బ; ఉత్తర 1)

గత వారం కన్నా యీ వారంలో మీకు ధైర్యమెక్కువ కాగుతుంది. మీరు చేసే పనులలో కొన్ని ఆటంకాలు వచ్చినా మీ పట్టుదల, కార్యదీక్ష కార్యజయానికి తోడ్పడుతుంది. మీరు ఇతరులకు చేసిన వాగ్దానాలు ఒరవడానికి కొన్ని ఇబ్బందులు వస్తవి. ప్రయాణాలకు ఖర్చు కల్గును. డబ్బు రాబడి తృప్తిగా ఉండదు. అయాచిత ధనాపేక్షతో చేయకూడని పనులు చేస్తారు. సంతానంవల్ల కొన్ని చికాకులు కల్గును. కోర్టు వ్యవహారాలలో అనుకూలసూచనలు కన్పడును. కుటుంబ ఖర్చులు ఎక్కువ. వృత్తి వ్యాపారాలలో కొన్ని ఆటంకాలు వచ్చును. ఉద్యోగంలో విసుగుదనం పెరుగుతుంది. 9, 10 గంతోషం, బంధుమిత్ర దర్శనం, వింత వార్తలు 11 నుంచి 15 అసంతృప్తి, ఆరోగ్యం, బంధు విరోధం. 16 వినోదాలు, ధనలాభం, ధర్మచింతన.

కన్య

(ఉత్తర 2,3,4; హస్త; చిత్త 1,2)

మీకు లోగడ వ్యతిరేకంగా ఉన్నవారు మీకు అనుకూలంగా ప్రవర్తిస్తారు. వ్యవహారాలలో చిక్కులు తీరి కార్యజయం కల్గుతుంది. గౌరవ మర్యాదలకు లోటుండదు. ఆదాయం పెరుగుతుంది. శుభ సంతోష కార్యాల నిమిత్తం ఖర్చులు చేస్తారు. బంధువర్గం తాలూకు ముఖ్య అవసరాలకు మీ సహాయం కావలసి ఉంటుంది. నిత్య కృత్య కార్యాలలో మంచి మార్పులు వచ్చును. స్థిరాస్తి వ్యవహారాలలో కొంత చికాకు కల్గే సావకాశముంది. కొత్త మనుష్యుల స్నేహితం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో ధైర్యం కల్గుతుంది. 9, 10 కార్యాటంకం, అతృప్తి, సందేహాలు. 11,12 మనో ధైర్యం, శుభ వార్త, ద్రవ్యాది లాభం, వస్తు వాహనాలు 13,14,15 మనస్తాపాలు, కార్యభంగం

తుల

(చిత్త 3,4; స్వాతి; విశాఖ 1,2,3)

ఈ వారం మీకు ధైర్యం పెరుగుతుంది. ఉత్సాహం సుఖం తక్కువ, మీరు చేయదలచుకున్న పనులకు ఆలోచనలు సమకూరును కాని నెరవేర్చడానికి తగిన వాతావరణం ఉండదు. ఇతరులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకల్గుతారు. దూరం నుంచి శుభ వార్త వస్తుంది. కుటుంబ సంతోషాలు నెరవేరును. స్థిరాస్తి అభివృద్ధికి కొన్ని ఆటంకాలు వచ్చును. చేతిలోకి డబ్బు వస్తుంది. గొప్ప వారితో సమాలోచనలు జరుపుతారు. ప్రయాణావసరాలు కల్గును. వృత్తివ్యాపారాలలో ఉత్సాహవంతంగా గడుపుతారు ఉద్యోగం శ్రమ యెక్కువ, తీరిక ఉండదు. 9,10 గౌరవం, ధనలాభం, పెద్దల దర్శనం, స్త్రీ సుఖం. 11,12 కుటుంబ చికాకులు డబ్బు చిక్కులు 13,14 సంతోషం, బంధుదర్శనం, 15 అనుమానాలు, బద్ధకం.

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ; జ్యేష్ఠ)

ప్రస్తుత వాతావరణంలో కొంత ధైర్యం కల్గుతుంది. పరీక్షలు వస్తే వాటిలో జయం పొందుతారు. కుటుంబ చికాకులు అసౌఖ్యం తగ్గేట్టు కనపడదు. బంధువర్గంతో సమస్యలు వచ్చును. రాబడిలేక పోయినా ఖర్చులు చేసి ఖర్చులు చేయవలసి ఉంటుంది. మీమంచి తనాన్ని చూచి స్నేహితులు సహాయ చేస్తారు. మనసులో లేని పోని ఆలోచనల వల్ల అనారోగ్యం తెచ్చుకుంటారు అప్పులతో తగాయిదాలు తప్పే సావకాశముంది. వృత్తి వ్యాపారాలు శ్రమతో నడుపుతారు ఉద్యోగంలో కొంత ధైర్యము వస్తుంది. 9,10 వసవాని, విరక్తి, అవమానం 11,12 పెద్దల దర్శనం, ధనలాభం, గౌరవం, సుఖ భోజనం 13,14 ఆటంకాలు మనస్తాపం, సందేహాలు 15 శుభవార్త, సంతోషం.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1)

మీకు కాలం అనుకూలంగానే కనపడుతుంది. కాని పైకి చెప్పుకోలేని ఆర్థికపరమైన విషయాలు మనసులో వేధిస్తూ ఉంటవి. డబ్బు ఉత్పాదకులుంటారు. ప్రత్యేకపు ఖర్చులు పెరుగును. బంధువర్గం అనారోగ్యం కొంత ఆందోళన కల్గించును. మీరు విలువగల వస్తువులు కొంటారు. యంత్రాలు, ఇనప సామానుల వల్ల లాభం కల్గుతుంది. కొన్ని వ్యవహారాలలో అపుల సహాయం పొందుతారు. మీకు నలత చేసే సావకాశముంది. స్థిరాస్తి అభివృద్ధి యత్నాలు నిర్విఘ్నంగా సాగుతవి. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంలో ప్రోత్సాహంగా ఉంటుంది. 9,10 ధనలాభం, పెద్దల దర్శనం, ఇష్ట భోజనం, 11,12 వృథా ఖర్చులు, తిప్పట, వస్తు నష్టం, 13,14 అధికార్ల సహాయం, బహుమానం. 15 తిప్పట, కుటుంబ చికాకులు, అడ్డంకులు.

మకరం

(ఉత్తరాషాఢ 4; శ్రవణం; ధనిష్ట 1,2)

(మిగతా 4వ పేజీలో)

వాకిడి

సోమవారం, మార్చి 10, 1958

హైదరాబాద్

406.4 మీటర్లు (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్; కార్యక్రమ సవరణ 7-00 తెలుగున వార్తలు 7-15 వై॥ సత్యనారాయణ్: సితార్; రాగ్ బైరవ్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠం 8-45 మహమూదుకీర్తనలు, దాస్రా 9-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 సుగమ్ సంగీత్ 12-50 మరాఠీలో వార్తలు 1-00 వాద్య సంజోర్ 1-10 గానలహరి 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? జానపద గేయం, ఆంధ్రప్రదేశ్‌లో సంఘేమ వికాస కేంద్రాలు (ప్రసంగము) చేయంగల విన్నపాలు, ప్రసంగము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ: కథాంశ రచన: త్రిపురనేని గోపీచంద్ 7-30 మనదేశపు ఆర్థిక వ్యవస్థ: ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానము (ప్రసంగము) 7-40 విరామ సంగీతం 7-45 గాత్ర సంగీతం 8-45 సుగమ సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీత్ 9-45 వై॥ సత్యనారాయణ్: సితార్; రాగ్ బసంత్, కాఫీ 10-30 ప్రసారసమాప్తి

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 శిష్టా గణపతిశాస్త్రి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ సంగీత 1-30 సుగమ్ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మనదేశపు ఆర్థికవ్యవస్థ ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానము (ప్రసంగము) 7-40 సుగమ్ సంగీత్ 8-00 ఈదర నాగిరాజు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియన్ కాపలోని లిటరేచర్ 9-25 సుగమ్ సంగీత్ 9-45 చిన్మయలహరి: హిందూస్థానీ గాత్ర సంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

8-3-1958 శనివారం

కుసుమబియ్యం కొ॥	54-0-0	78-0-0
వాడ్డు ,,	50-0-0	58-0-0
అక్కుల్లు కొ॥	51-12-0	54-1-0
19వ నెంబరు	58-0-0	61-0-0
24 నెంబరు బి॥	65-0-0	70-0-0
కుసుమబియ్యము	59-0-0	61-0-0
ఢిల్లీ బోగాలు	61-8-0	68-0-0
శ. 12 బియ్యం	59-0-0	61-0-0
జొన్నలు-తెల్లవి	88-8-0	98-8-0
,, చట్టి	82-8-0	88-8-0
,, పచ్చవి	82-0-0	88-0-0
పసుపు కొ॥	28-0-0	88-0-0
కందులు	37-8-0	43-0-0
ఎర్రకందులు చి॥	86-0-0	87-0-0
పెసలు	41-0-0	52-0-0
మినుములు	49-0-0	50-4-0
శనగలు	86-0-0	96-12-0
ఉలవలు	27-0-0	28-0-0
బెల్లము	28-0-0	88-0-0
మిర్చి	90-0-0	130-0-0
చింతపండు కొ॥	25-0-0	82-0-0
ఉల్లిగడ్డ	9-0-0	12-0-0
గోధుమలు	55-0-0	68-0-0
ఎర్రగోధుమలు	56-0-0	57-0-0
మక్కగోధుమలు	61-0-0	68-0-0
కుసుమలు	40-0-0	42-0-0
నువ్వులు	100-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	55-8-0	56-0-0
ఇలాతిపలుకు పె॥	75-0-0	76-0-0
ఆముదాలు	54-0-0	58-10-0
ప్రత్తిగింజలు	28-0-0	81-0-0
నూనె 12 నేర్లు	14-9-0	---
కందిపప్పు పె॥	55-0-0	56-0-0
కందిపప్పు చి॥	50-0-0	52-0-0
మినప పప్పు	67-0-0	—
పెసర పప్పు	66-0-0	70-0-0
శనగ పప్పు	48-0-0	44-0-0
సిరశనగ పప్పు	59-0-0	67-0-0
లంకపప్పు	42-0-0	—
ధనియాలు	37-8-0	48-2-0
యిలాతికాయ	50-0-0	58-0-0
కుంకుళ్లు	78-8-0	86-8-0

హిందీ యోగ్యతా పత్ర వితరణోత్సవం

(వ పేజీ తరువాయి)

రావుగారు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి 1957 అగస్టు పరీక్షలు యందుత్తీర్ణులైన వారికి యోగ్యతా పత్రాలనువంపిణీచేస్తారు. ప్రాథమిక, మాధ్య రాష్ట్రభాషా పరీక్షలలో జనరామకేంద్రంలో సర్వప్రథములుగాఉత్తీర్ణులైన విద్యార్థులకువారుబహుమతులు కూడా పంపిణీచేస్తారు.

హిందీ విద్యార్థులు "సచ్చాకన్ స్థ" అనే హిందీ నాటకాన్ని ప్రదర్శిస్తారు.

భారత సుభిక్షానికి

జనతా పోలసీ

జీవిత భీమా లాభకరం

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/1/58

విజయవంతమైన 8వ సంయుక్త వారం!

అశేష ప్రేక్షకాదరం పొందుతున్న పౌరాణిక చిత్రం.....

విజయగోపాల్ వారి

గంగా గౌరీ సంవాదం

నటీనటులు: జానకి, కృష్ణకుమారి, పద్మ, రమణారెడ్డి, నాగయ్య, సి. హెచ్, నారాయణరావు, రాజశ్రీ, హేమలత

రాహత్ హైదరాబాద్ — రీగల్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

(Cima) — బార్లా రిలీజ్ —

విజయవంతమైన 8వ సంయుక్త వారం!

శ్రీ రాజలక్ష్మీ ఫిలిం కంపెనీవారి

అన్న-తమ్ముడు

నటీనటులు: ఎన్.టి. రామారావు, జానకి, ముక్కామల, ఆర్. నాగేశ్వరరావు, రాజసులోచన, గిరిజ, మాలతి, రేలంగి

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మార్కండేయ వరంగల్

—చమియా రిలీజ్—

ఆ పూరి అప్పుడులో నేను డాక్టర్ని. వెంకన్న కోడుక్కి జబ్బుచేసిన ఆ రోజు నే నెప్పటికీ మర్చిపోలేను. పుర్రెలు పరిక్షించి చూస్తే చాలా క్షీణంగావుంది. నాదగ్గర కావలసిన సాధనా లేమీ లేవు. ఏం చేయగలను? కాని ఎలాగో చేతుడేవుడన్న జబ్బు నయమయ్యి కుర్రాడికి నెమ్మదించింది. దగ్గరలో డాక్టరు వుంటేగల సౌకర్యమేమిటో అవా వెంకన్నకి తెలిసొచ్చింది. నేనుచేసిన కొద్ది వైద్యసహాయానికే అతను ఎంతో కృతజ్ఞత తెలియజేశాడు. ఆమాత్రం వైద్యసహాయమూ కూడా పొరకక సాటివాడు ఎల్లా అవస్థలు పడుతున్నారో, మనం డబ్బు పెట్టుపు నేనుకొన్నందువల్ల వారుహాయ ఎల్లా సుఖపడగలరో అతనికి చెప్పాను. అంతే – రూపాయిలు నిండిన ఓ మనియార్డరు ఆ నాయంత్రం అయిదు నా దగ్గరికి తెచ్చారు. ఎంతో ఆశ్చర్యమనుంది. ఆ విధమన జాతీయ ప్రణాళిక పొదుపు పథకానికి నేను చాలా పెద్దమనుషుడు! నాకు పట్టరాని సంతోషం కలిగింది. అవేళ నా విధి నేను నెరవేర్చినట్లు భావించాను.

మీ పొదుపు చేసే జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లలో గాని, ఇతర పొదుపు పథకాలలో గాని పెట్టండి. మీకు ప్రయోజనం హామీ ఉంటుంది. మీ డబ్బు లేకుండా వడ్డీ కిస్తుంది. అంతేకాకుండా ఆదాయపు పన్నుకు, సర్చార్జీ, రోజు, రాలవలు, విద్యుచ్ఛక్తి మొదలైన సౌకర్యాలు విస్తరింపజేసే అంశాలుగల జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే సహాయం చేస్తూన్న సంతృప్తి కూడా మీకు లభిస్తుంది.

12-వ్వర్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు

* వన్నులు లేకుండా సాధారణ 5.41% వడ్డీ
* రూ 5 మొదలు రు 5,000 వరకు విలువల్లో ప్రతి పోస్టాఫీసులోనూ లభ్యమవుతాయి.
* ప్రభుత్వం పూచీ ఇచ్చినవి

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు ఇతర ప్రభుత్వ సెక్యూరిటీలు:

10-వ్వర్ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికేట్లు

పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు

పొదుపులు పెద్దప్రయోజనాలు

భారత నిర్మాణానికి తోడ్పడండి

DA 57/3816

బాలాయ పొదుపు ఉద్యమ సంస్థ

ఇతర వివరాలకు సమీపంలోని పోస్టాఫీసులో సంప్రదించండి గాని, మీ రాష్ట్రానికి సంబంధించిన జిల్లాలో సేవింగ్సు ఆఫీసులో గాని వ్రాయండి.

వార ఫలాలు

(3వ పేజీ తరువాయి)

మీకు ఈ వారంలో బంధువులవల్ల నష్టపడి ఎక్కువ అవుతుంది. మీరు అనుకున్న సహాయం జరుగదు పైగా వారిని గురించి ఖర్చు అవుతుంది. ప్రిస్టిజ్ ఎక్కువ. దేవతా శుభకార్యాలకు కాలం అనుగుణ్యంగా ఉంది. ప్రాణవర్గంవల్ల కొంత నష్టం. చికాకులు రావచ్చు. స్థిరాస్తి సంబంధమైన వ్యవహారాలలో జాగ్రత్తగా కాలాన్ని అనుసరించి సర్దుబాట్లు చేయడంవల్ల ఇబ్బందులు తప్పిపోతవి. వాహనాలు, యంత్రాలవల్ల ప్రమాదాలు రాకుండా మెళకువగా వ్యవహరించడం మంచిది. కుటుంబ ఖర్చులు పెరుగును. వృత్తి వ్యాపారాలు ప్రయత్నంతో పైకి రాగల సూచనలున్నవి. ఉద్యోగంలో కోసం కష్టపడి సహాయం చేయడం సుఖంగా గడిచిపోతుంది. 9 నుంచి జరుగుతుంది. ప్రయాణాలలో 12 సత్పురుషుల స్నేహం, డబ్బు రాబడి, శుభవార్త, సంఘ మర్యాద, 13,14 వస్తువస్త్రం, బద్ధకం 15 త్రిప్పట, పెద్దల సహాయం

కుంభం

(ధనిష్ట 3,4; శతభిషం; పూర్వాభాద్ర 1,2,3)

మీరు చేసే పనులలో బాధ్యతలు యెక్కువ. సమయానికి సర్దుబాట్లు చేయలేక పోవడంవల్ల నిష్టూర్యాలు, నిందలు రావచ్చు. గౌరవ మర్యాదలు నిలబెట్టుకొనుటకు సతమత మవుతారు ఈ సందర్భంలో అప్పుల సహాయం కూడా కోరడం జరుగుతుంది. కుటుంబ ఖర్చులు పెరిగిపోతవి. పిల్లల మీద ఆగ్రహం చేయడం జరుగుతుంది మీ ఇబ్బందులలో కూడా ఇతరుల కోసం కష్టపడి సహాయం చేయడం చెలరేగుతుంది. ప్రయాణాలవల్ల నష్టం కల్గుతుంది. దైవానుగ్రహం, విష్ణు సహస్ర నామం కొంత మేలు కల్గిస్తుంది. డబ్బు ఇబ్బంది మీరు అనుమానపడినంత ఉండదు. వృత్తి ఉద్యోగాలలో రాబడికంటే ఆర్భాటం ఎక్కువ. 9 నుంచి 12 ప్రయాణాలు, చోరభీతి, వివాదాలు, మనోభీతి. 13,14,15 సంతోషం, కార్యజయం, మిత్రుల సహాయం, గౌరవం.

గాయాలు వంటివి తగులకుండా చూసుకోవాలి వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉంటవి. ఉద్యోగం తృప్తిగా గడిచి పోతుంది. 9,10 విరోధం ఉద్యోగ చికాకులు. ప్రయాణాలు, వృథా ఖర్చులు 11 నుంచి 14 ధనలాభం, గౌరవం, సంతోషం. 15 బద్ధకం, వైరాగ్యం.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర; రేవతి)

ఈ వారంలో నిత్యకృత్య వ్యవహారాలు మామూలుగా నడుస్తున్నా మీకు తెలియని అశాంతి మనసులో బాధిస్తుంది. ఏపని నిశ్చయంగా చేయలేక పోతారు. చురుకు పాలు తక్కువగా ఉంటుంది. ఇటువంటి సందర్భంలో ఆప్తుని సహాయం పొందడం అవసరం బంధువులవల్ల, స్థిరాస్తివల్ల, చికాకులు వచ్చే సూచనలున్నవి. కుటుంబంలో లేనిపోని గొడవల మూలకంగా మీకు కోపం చెలరేగుతుంది. ప్రయాణాలవల్ల నష్టం కల్గుతుంది. దైవానుగ్రహం, విష్ణు సహస్ర నామం కొంత మేలు కల్గిస్తుంది. డబ్బు ఇబ్బంది మీరు అనుమానపడినంత ఉండదు. వృత్తి ఉద్యోగాలలో రాబడికంటే ఆర్భాటం ఎక్కువ. 9 నుంచి 12 ప్రయాణాలు, చోరభీతి, వివాదాలు, మనోభీతి. 13,14,15 సంతోషం, కార్యజయం, మిత్రుల సహాయం, గౌరవం.

హైదరాబాద్ పురపాలక సంఘం

టెండర్ నోటీసు

రిజిస్టర్డ్ ఎ; బి; మరియు కంట్రాక్టర్లనుండి చిక్కడపల్లి 15వజిల్లాలో కల పారిశ్రామిక లేబర్ కాలనీకి డ్రెయినేజి కనెక్షన్ వేయుటకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు 14-3-1958వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా ఈ దిగువ సంతకం చేసినవారి కార్యాలయానికి చేరవలెను. టెండర్లు టెండరు దారుల సమక్షంలో అదే రోజున సాయంకాలం 4 గంటలకు తెరువబడును.

కంట్రాక్టు మొత్తం రు. 31,439/-
నగదు బయానా రు. 629/-

ఇతర వివరాలను ఈ దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి ఆఫీసు పని చేసే వేళలో ఏవైనా తెలుసుకోవచ్చును.

(సం) మహమ్మద్ ఉస్మాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డ్రైనేజ్ డివిజన్

మార్చి 14వ తేదీన విడుదల

మీరు చూడడానికి ఆతురతతో వేచివున్న ఉత్తమ

పౌరాణిక చిత్రం



నటీనటులు: అంజలి, జెమినీగణేషన్, రేలంగి, రాజసులోచన, చలం, ముక్కామల, ఇ.వి.సరోజ

దర్శకత్వం: యోగానంద్

(Trupix) — చక్రియా రిలీజ్ —

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

(1 వ పేజీ తరువాయి)

గాల మంత్రి ఉపప్రశ్న ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇట్టి సంస్థను స్థాపించడానికి ఎంత ఖర్చవుతుందనేదానివల్ల ఎట్టి ప్రయోజనాలు కలుగుతవి అనే విషయాలను పరిశీలించిన మీదటనే సంస్థను స్థాపించే విషయమై నిర్ణయం చేయవీలవుతుందని అన్నారు ఇన్ స్పెక్టరు జనరలు ఇంకా పని పూర్తి చేయలేదనీ, వివరాలను ఆయన తయారుచేసిన తరువాత వాటిని పరిశీలిస్తుందనీ ముఖ్య మంత్రి తెలిపారు

గ్రామీణుల అప్పులమాఫీ

విపరీతంగా వడ్డీలు వసూలు చేసే వారి బారి నుండి గ్రామస్థులను తప్పించడానికీ, వారి ఋణగ్రస్తతను పోకార్చడానికి గ్రామస్థుల ఋణాలన్నిటిని రద్దు చేయాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సమాధానం ఇస్తూ ఇందువల్ల కలిగే లాభనష్టాలను పరిశీలించిన మీదటనే ప్రభుత్వం ఋణాలను రద్దుచేస్తూ ప్రకటన చేయవీలవుతుంద అన్నారు.

లైసెన్సులద్వారా వడ్డీ వ్యాపారాన్ని రాష్ట్రమంతటా క్రమబద్ధం చేసే సమగ్ర శాసనం చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, న్యాయాన్యాయ విచక్షణలేకుండా వివరీతమైన వడ్డీలు వసూలు చేసేవారివల్ల, కలిగే బాధను తొలగించడమే ఈ శాసనోద్దేశమని మంత్రి అన్నారు.

గ్రామీణుల ఋణగ్రస్తత విషయమై లెక్కలు సేకరించేటందుకు ఒక కమిటీని యేర్పరచడంవల్ల చిక్కులు కలుగుతవనీ, గ్రామ ప్రాంతాల ప్రజలకు అప్పు పెట్టే ఇతర మార్గాలు కల్పించిన మీదటనే ప్రభుత్వం ఎట్టిచర్యనైనా తీసుకొనవలసివుంటుందని ఆయన అన్నారు.

గ్రామస్థులకు కావలసిన అప్పులలో స్వల్పభాగాన్ని మాత్రమే ప్రభుత్వము, సహకార సంస్థలు ఇస్తున్నవని ఆయన అన్నారు.

అనుబంధ ప్రశ్నలపరంపరకు మంత్రి సమాధానమిస్తూ వ్యవసాయకులు పండించే ధాన్యాదికానికి లాభదాయకమైన ధర ఇచ్చినప్పుడే గ్రామీణులు ఋణగ్రస్తత తొలగవీలవుతుందని శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు ఆప్పుడు వారు తమ అవసరాలకుగాను ఏ మార్గాన్నైనా సరే అప్పు చేయవలసి వస్తున్నదనీ, గ్రామ సహకార పరపతి సంఘాలు సహకార మార్కెటింగ్ సంస్థలు అభివృద్ధి అయితే రైతుకష్టాలు చాలావరకు తగ్గుతవనీ ఆయన అన్నారు. 1951-52లో ధాన్యం ధర పెరిగినప్పుడు వ్యవసాయకులు తమ అప్పులు తీర్చివేయగలిగారనీ, ధరలు పడిపోయినప్పుడు పరిస్థితి అధ్వాన్నమైందనీ ఆయన అన్నారు.

మంత్రులు—ఎన్నికల ప్రచారం

మంత్రులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనగూడదని నిషేధమేమీ లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు సభవారికి తెలిపారు. "మేమి మంత్రులమైనప్పటికీ కాంగ్రెస్ సభ్యత్వాన్ని మేము వదులుకోలేదు. కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేయడం అనుచితం ఎంతమాత్ర మూ కాదు" అని ముఖ్యమంత్రి ఆర్థికశాఖ మంత్రి పక్షాన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు

రాష్ట్ర అసెంబ్లీకి ఒంగోలునుంచి జరిగిన ఉప ఎన్నిక సందర్భాన మంత్రులు చేసిన పర్యటనల వల్ల ప్రభుత్వానికి ఖర్చేమీ తగలలేదని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు అంతకు పూర్వం శ్రీ కాశిరెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపి ఉండెను.

వ్యవసాయ, అటవీ శాఖల పద్దులు

(1వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో నదుల లోయ ప్రదేశాలలోనూ చేపలనుపట్టి పరిశ్రమ అభివృద్ధిచేయటానికి ఎన్నో అవకాశాలు కలవనీ కూడా ఆయన అన్నారు.

పంటల పరిస్థితి

ఒక్కడక్కడ వర్షాలుపడక పంటలు పండకపోయినా, రాష్ట్రం మొత్తం మీద పంట గత సంవత్సరంకంటే హెచ్చు అని ఆయన వెల్లడించారు ట్రాక్టర్లు కూడా వర్తిస్తున్న మోటారు బండ్ల వన్నును ట్రాక్టర్ల కూ మూతం తగ్గించటానికి ప్రభుత్వం యోచిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు వెయ్యి ట్రాక్టర్లు ఉన్నాయని ఆయన వెల్లడించారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో మొత్తం 3 లక్షల ఎకరాలలో పొగాకు పంట సాగుతున్నదనీ, రాష్ట్రంలో పొగాకు మార్కెటింగ్ యార్డులు స్థాపించడానికి కోట్లకొలది రూపాయలు ఖర్చు కాగలవనీ, అయినా ప్రభుత్వం కొన్ని మార్కెటింగ్ యార్డులు స్థాపించటానికి ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు రాష్ట్రంలోని పొగాకు ఉత్పత్తిదారులకు సరసమైన ధరలు చెల్లించటానికి పొగాకు వ్యాపారస్థులు అంగీకరించారని ఆయన అన్నారు. నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో నూనె గింజల పరిశోధనా కేంద్రాలను స్థాపించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, భారతదేశానే గింజల కమిటీ ఈ విషయంపై త్వరలో ఒక నిశ్చయానికి వస్తుందనీ ఆయన అన్నారు. ప్రతి ఫిర్కాలోనూ ఒక పశువైద్యశాల స్థాపించటానికి ప్రస్తుతం 5000 ఎకరాలలో మాత్రమే ఉన్న జీడిమామిడి తోటలను 10,000 ఎకరాలకు పెంచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటకు తగిన ధర లభించేటట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలా జరగక పోతే అధికోత్పత్తి సాధించలేమని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యసేకరణ విధానాలవల్ల రైతులు పరిపుట పండించటానికి భయపడి వేరుశనగ మొదలైన వాణిజ్య పంటలవైపు మొగ్గుతున్నారని, ఇందువల్ల అధికాహారోత్పత్తి సాధ్యం కాదనీ ఆయన అన్నారు పెద్దపెద్ద భూస్వాములపై ఎక్కువ పన్నులు వేయటానికి రైతులకు మాత్రం న్యాయమైన ధరలు చెల్లించబడుతవి అని ఆయన అన్నారు

ఈ డిమాండ్లకు ప్రతిపక్ష సభ్యులు అనేక కోత తీర్మానాలు ప్రవేశపెట్టారు.

డిమాండ్లపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ వి విశ్వేశ్వరయ్య (కమ్యూనిస్టు) పంటలోగోలను అమ్మవలో పెట్టగూడదన్నారు దీనివల్ల ఉత్పత్తిదగ్గిరవస్తారు ఉత్పత్తి దారులకు సరసమైన ధర లభించటానికి వీలుగా పంటల కాలంలో వ్యవసాయోత్పత్తులకు కనీస ధరలు నిర్ణయించాలని ఆయన కోరారు

చౌక ధాన్యం డిపోలను గ్రామాలలో అధికసంఖ్యలో నెలకొల్పాలనికూడా కోరారు. కొలుదార్ల వేధనలీనివారించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

నేషనలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అటవీ ఉత్పత్తులను కంట్రాక్టర్లకు ఇచ్చి వేస్తున్నందువల్ల ప్రస్తుతం ప్రజలు వంటచెరకుకోసం చాలా ఎక్కువధర చెల్లించవలసి వస్తున్నదన్నారు. ఈ పద్ధతికి కార్మికులకు, పంచాయితీలకు కంట్రాక్టులు ఇవ్వాలని ఆయన సూచించారు.

ఒకే శాఖక్రింద వ్యవసాయం, నీటిపారుదల

వ్యవసాయం, నీటిపారుదల ఒకే శాఖ కింద ఉంచబడాలని శ్రీ రామకృష్ణరాజు మరొక సూచన చేశారు ఇలా చేస్తే ఆ రెండుశాఖలమధ్య కలిసి పనిచేయటం, సహకారం బాగా ఉంటుందన్నారు. స్వాధీనంచేసుకున్న ఎస్టేట్లలో మిగులుగా నీటివనరులుపథకాలుఅమలు పరచాలని, లాభం వస్తుందా రాదా అనేది చూడకూడదని, ప్రజలకు సహాయం కల్గుతున్నదా లేదా అనే దే చూడాలని అన్నారు. శ్రీమతి వాణి రమణారావు (కాంగ్రెస్) గిరిజనులకు తగినంత సహాయం లభించాలన్నారు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి (కాంగ్రెస్) తెలంగాణాలో వలెనే ఆంధ్రలో కూడా తక్కావీ బకాయిలకు రెమిషన్లు ఇవ్వాలన్నారు.

శ్రీ కె. రాజమల్లు (సోషలిస్టు) తెలంగాణాలో వ్యవసాయోత్పత్తులు పెంచడానికి చర్యలు గైకొనాలని, అటవీశాఖలో అవినీతిని నిర్మూలించాలనీ కోరారు.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (కాంగ్రెస్) రైతులకు సరసమైన ధరలు ఇప్పించడానికి పాటుపడుతున్నందుకు మంత్రి తిమ్మారెడ్డిగారిని ప్రశంసించారు. రైతులకు ఇంకా ఎక్కువఋణ సౌకర్యం కల్పించాలని అన్నారు.

శ్రీ అల్లూరి బాపినీడు (కాంగ్రెస్) తక్కావీ అప్పులు సమయానికి ఇవ్వబడేవిధంగా ప్రభుత్వం కట్టుదిట్టాలు చేయాలన్నారు. శ్రీ జి గోపాలరెడ్డి (పి. డి. ఎఫ్) బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించిన మొత్తం తక్కువగా ఉన్నదన్నారు. వ్యవసాయంతోపాటు పశువుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం పాటుపడాలన్నారు

శ్రీ ఎస్. సి. శేషాద్రి (కాంగ్రెస్) వ్యవసాయదారునికి పాడక, క్రిమి సంహారి మందులు ఇవ్వాలన్నారు.

శ్రీ కృష్ణమాచారి (స్వతంత్ర) బంజరు భూములను హరిజనులకు, భూమిలేని ఇతర ప్రజలకు పట్టాలుగా ఇవ్వాలన్నారు.

శ్రీ గోపిడి గంగారెడ్డి (సోషలిస్టు) వ్యవసాయశాఖలోఅవసరతకలనుతొలగించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు

ఈ డిమాండ్లపై చర్చకు రేపు సోమవారం నాడు మంత్రిగారు సమాధానమిస్తారు.

బంజరుభూముల సముద్ధరణ

(2 వ పేజీ తరువాయి)

అడవి భూమి ఒక ఎకరం 6 లేక 7 ట్రాక్టరు గంటలలో బాగుచేయబడేది, బాగుచేయడమంటే ఆ భూమిలోని చెట్లను నరకడం, వాటిని ముక్కలుగా నరకడం మొదలైన కార్యక్రమాలాపాలను నిర్వహించడమన్న మాట. ఒక్కొక్కప్పుడు ఈ పని ఒక వారం నుంచి కొన్ని నెలల వరకూ కొనసాగేది.

"కార్మికులకు యిక్కడ అన్ని సౌకర్యాలు కల్పించబడ్డాయి. వారికి చలవ కళ్ళజోళ్లు, దొర టోపీ, మంచినీళ్ళ సీసాలు, దుస్తులు యివ్వబడతాయి పని చేసే స్థలంలో వైద్య సౌకర్యాలు కూడ వున్నాయి. కార్మికులు శిబిరాలలో నివసిస్తారు. వారికి వార్తా పత్రికలు, రేడియో సౌకర్యాలు, ఆటల సౌకర్యాలున్నాయి. కేంద్ర ట్రాక్టరు సంస్థలో పని నాకు బాగా వచ్చింది."

తెలంగాణ మహాసభ

(1వ పేజీ తరువాయి)

విధమైన విరక్తి భావం ప్రబలిందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తెలంగాణా ప్రజల భావాలను సరిగా అర్థం చేసుకోలేదని, నిరంకుశ విధానాన్ని అవలంబిస్తున్నారని శ్రీ వెంకటస్వామి ఆరోపించారు.

ఈ విమర్శల ఉద్దేశం తెలంగాణా ప్రజలకు, ఆంధ్రప్రజలకు మధ్య విభేదాలను రెచ్చగొట్టడం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వం పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బోజ రెడ్డి మాట్లాడుతూ, ఈ కన్వెన్షన్‌కు రాజకీయ ఆశయాలేమీలేవని, తెలంగాణాకు ఇవ్వబడిన రక్షణలు అమలు పరచే విధంగా చూడటమే దీని ఉద్దేశమని అన్నారు.

మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎళ్ళోజు, అసెంబ్లీలో సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ రత్న సభాపతి, హైదరాబాద్ కార్పొరేషన్ స్థాయీ సంఘాధ్యక్షులు శ్రీ ఆజముద్దీన్, మాజీ మంత్రి శ్రీ చెన్నారెడ్డి, మజ్లిస్ నాయకుడు శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్ గారలు కూడా ప్రసంగించారు.

24 వ సంయుక్త వారంలో కూడా "భాభి"

చిత్రాన్ని ఎందుకు ప్రజలు విరగబడి చూస్తున్నారు?...

దీనికి సమాధానం

1. భారతీయ సంస్కృతిపై ఆధారపడింది
2. కుటుంబిక గాథ
3. కథ, సంగీతం అత్యద్భుతంగా ఉన్నవి
4. ఈ చిత్రంలో వినోదపు విలువ ఉన్నది

నేడే చూడండి!

ఎ. వి. ఎమ్. వారి భాభి

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3, 6-15, 9-30

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

మార్చి 13 వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

ఎన్. సి. ఫిల్మ్స్ వారి మిస్. బాంబే

నటీనటులు: సంజీవయవంత్, అజిత్, విజయలక్ష్మి, రెహమాన్, శివారి, రమేశ్ ఠాకూర్, భగవాన్

దర్శకత్వం: కేదార్ కపూర్ సంగీతం: హన్స్‌రాజ్ భేత్

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

ఇంతవరకు నిర్మించబడని బ్రహ్మాండమైన చిత్రం.....

బి.సి. ప్రొడక్షన్స్ వారి

బాఘి-సిపాహి

నటీనటులు: మధుబాల, రాజన్, పూర్ణిమ, ఓంప్రకాశ్, చంద్రశేఖర్, స్వరూప వగైరా...

దర్శకత్వం. భగవాన్‌దాస్ వర్మ సంగీతం: కె. కె. బైరిపన్

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

నేడు 2 థియేటర్లలోను 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

సోమవారంనుంచి ప్యాలెస్‌లో మాత్రం 3-30 కు మ్యాటినీ గలదు

ఇంకా: పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ సింధ్ లాతూర్ త్వరలో శారద నాందేడ్

(Trupix) —ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్—

అసాధారణ ప్రకటన

ఉగాది నాటి విడుదల

బసంత్ పిక్చర్స్ వారి

రామభక్త హనుమాన్

(తెలుగు)

నటీనటులు: మహిపాల్, అనితాగుహ, త్రిపాఠి, బి. ఎస్. వ్యాస్, హెలెన్ వగైరాలు.....

దర్శకత్వం బాబూభాయ్ మిస్త్రీ

సంగీతం విజయభాస్కర్

(Cima) — పూర్ణా రిలీజ్ —

నటీనటులు:

జగ్గయ్య, అమర్‌నాథ్, ఎ. వి. సుబ్బారావు, శివరావు, సూర్యకళ, రేవతి, లలితారావు, కనకం

దర్శకత్వం: వై. వి. రావు సంగీతం: పెండ్యాల

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్ ప్రభాత్ నిజామాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30



(TRUPIX) — ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్—

జయభేరి మ్రోగిస్తున్న 4 వ సంయుక్త వారం

ప్రతి కుటుంబానికి ఒక చక్కని సందేశాన్నందించే అసమానమైన పౌరాణిక చిత్రం...

నాటి కళాకారులు సమర్పించు

శ్రీ కృష్ణ గారడి

(అను భీమార్జున గర్వ భంగం)

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukrramjahi Road, Hyderabad. Editor: K. S. Subrahmanyam.